# మన్నెంలో...

సంపుటి 20 సంఖ్య 2

ఏప్రిల్ - జూన్ - 2016










## 'తెలుగు రిపోర్టర్స్' శిక్షణ కార్యక్రమం

ప్రైవేటు సర్క్యులేషన్ కొరకు

**ఎడిటోరియల్ టీం**

పి.యస్. అజయ్‌కుమార్

ఎల్. మల్లిక్

పి. రఘు

పి. త్రినాధరావు

టి. కాంతారావు

**అడ్వైజరీ కమిటీ**

కె. గంగారావు

ఇ. మహాలక్ష్మి

బి. సూర్యం

బి. చక్రధర్

ఎ. సూర్యనారాయణ

ఎ. కృష్ణారావు

పి. గున్నమ్మ

**చిత్రకారులు**

బి. హరి

**ప్రచురణకర్త**

'పరిచయ్'

ప్లాట్ నెం. 110, ఎండాడ

సెనోరా బీచ్ రిసార్ట్స్ దగ్గర

విశాఖపట్నం - 530 045

ఫోన్ : 0891-2526663

2735332

e-mail : mannemlo@laya.org.in

Web : www.laya.org.in

**ముద్రణ**

**రియల్‌టైమ్ కంప్యూటర్ సర్వీసెస్**

29-42-18,

ఎస్.బి.ఐ. కోలని

జడ్జికోర్టు ఎదురుగా

విశాఖపట్నం - 530 020

ఫోన్ : (0891) 2565270

## సంపాదకీయం

మన చుట్టూ ఉన్న పరిస్థితులు మారుతున్నయన్నది కళ్ళముందు కనిపిస్తున్న దృశ్యం. గత రెండు దశాబ్దాలలో ఈ మార్పులు చాలా వేగంగా వచ్చిపడ్డాయి. రోడ్డు సదుపాయం లేని ఒక మారుమూల గ్రామంలో సౌర విద్యుత్తు పేనల్స్‌తో డిష్ టీవిలు నడుస్తున్నాయి. దాంతో ఆ గ్రామంలో సాంస్కృతిక మార్పులు వస్తున్నాయి. కొత్త తరానికి పాత నృత్యాలు నచ్చడం లేదు. ఇంటి నిండా సినిమా హీరో, హీరోయిన్‌ల బొమ్మలే.

రవాణా, సమాచార సంబంధాలు పెరగడంతో ఆదివాసీలు స్వల్పకాలిక, దీర్ఘకాలిక వలసల బాట పట్టారు. పట్టణాలు, నగరాలలో రోజువారీ వేతన కూలీలుగా పోతున్నారు. వారికది పూర్తిగా కొత్త ప్రపంచం, మిరుమిట్లు గొలిపే ప్రపంచం. ఆ ప్రపంచంలో కొద్ది రోజులు ఉండి మళ్ళీ అడవిలోకి వచ్చేసరికి గందరగోళంలో పడుతున్నారు. ఆదివాసీ ప్రాంతంలో కొత్తతరం యువతపై ఈ ప్రభావాన్ని స్పష్టంగా చూడవచ్చు. అందుకే గ్రామంలో పాతతరానికీ, కొత్త తరానికీ మధ్య దూరం పెరుగుతుంది. దీనిని ఎలా ఎదుర్కోవాలి, ఏం చెయ్యాలి అనే దానికి ఎవరి వద్ద ఎలాంటి ఆలోచన వున్నట్లు కన్పించదు.

మరొక సంగతి ఏమిటంటే, మారుతున్న ప్రపంచంతో వ్యవహరించడానికి కొత్త నైపుణ్యాలు, చొరవ, తెలివితేటలు కావాలి. అంతేకాదు కాస్త చొరవ, చురుకుదనం, వ్యవహార దక్షత పెంచుకోగలిగితే ఈ మార్పులను మనకు అనుకూలంగా కూడా ఉపయోగించుకోవచ్చును. ఉదాహణకు ఆదివాసీలు పండించే పంటలు, ఇతర ఉత్పత్తులను మైదాన ప్రాంత వినియోగదార్లకు చేరవేయడానికి గిరిజనేతర వ్యాపారుల మీద ఆధారపడనవసరం లేదు. ఫేస్‌బుక్, సెల్‌ఫోన్, బ్లాగ్, వెబ్‌సైటు, సోషల్ మీడియా వంటి కొత్త సమాచార సాధనాలను అతి తక్కువ ఖర్చుతో ఉపయోగించుకొని ఆ పని చెయ్యవచ్చు. విశాఖ జిల్లా జి. మాడుగుల మండలంలో కొందరు ఆదివాసీ యువకులు చొరవ తీసుకొని రైతులతో సహకార సంఘం ఏర్పాటు చేసారు. ఫేస్‌బుక్‌ను ఉపయోగించి సంఘానికి వడ్డీలేని ఋణాలను సంపాదించారు. ఆదివాసీలను దోపిడి చేసే గిరిజనేతరులే కాదు వారి పట్ల అభిమానం, ఆపేక్ష గల వారు కూడా పౌర సమాజంలో వున్నారు. వారి మద్దతును కూడగట్టడానికే కొత్త సాంకేతిక, సమాచార సాధనాలు ఉపకరిస్తాయి. వాటిని ఉపయోగించడం ఎలాగో వారు నేర్చుకోవలసి ఉంది.

ఇందులో....

ఆదివాసీ రైతుల పరస్పర సహకార సంఘం ........ 1

ఎ.పి.లో గిరిజనుల క్రూరమైన అణచివేత ........ 8

మనం తింటున్నది ఆహారమేనా? ........ 11

తెలుగు పత్రికా విలేకరులుగా ఆదివాసీ యువతకు శిక్షణ ........ 15

గిరిజన ప్రాంతాలలో బాక్సైట్ త్రవ్వకం హానికరం ........ 20

ఆదివాసీ సమాజం - నేటి యువత ........ 22

ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు ........ 25

ఆదివాసీ వ్యవసాయం - మార్పులు ........ 28

ఆదివాసీ ప్రాంతాల్లో ఫైనాఫిల్‌తో అధిక ఆదాయము ........ 31

వార్తలు - విశేషాలు ........ 32

'మన్నెంలో...' ప్రచురింపబడే వ్యాసాల్లోని అభిప్రాయాలు ఆయా రచయితలవి మాత్రమే. పత్రిక వాటితో ఏకీభవించిందని అనుకోరాదు.





## ఆదివాసీ రైతుల పరస్పర సహకార సంఘం

రెండు సంవత్సరాల నిర్విరామ కృషి అనంతరం ఎట్టకేలకు ఆదివాసీ రైతులతో విశాఖపట్నం జిల్లా జి. మాడుగుల మండలంలోని గడుతూరు పంచాయితీ, గానుగరోలు గ్రామంలో ఒక పరస్పర సహకార సంఘాన్ని సుస్థిర వ్యవసాయ కేంద్రం (సి.ఎస్.ఎ.) వారి సహకారంతో స్థాపించుకోగలిగాము. అలాగే ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల గుర్తింపు చట్టం, 1995 క్రింద దీన్ని నమోదు చేయించి, గుర్తింపును కూడా పొందగలిగాము.

కోఆపరేటివ్ సొసైటీ పేరు **"గిరి సేంద్రీయ వ్యవసాయ, అటవీ ఉత్పత్తిదారుల పరస్పర స్వయం సహకార పరిమితి సంఘం లిమిటెడ్"** (ట్రైబల్స్ ఆర్గానిక్ అగ్రికల్చరల్ ఫారెస్ట్ గూడ్స్ మ్యానిఫ్యాక్చర్స్ మ్యూచువల్ సెల్ఫ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్). దీనిలో సిబ్బంది, కార్యనిర్వాహక అధికారులు, సంఘ సభ్యులు అందరూ ఆదివాసీలే. వీరంతా అత్యంత వెనుకబడిన ఆదిమ తెగలైన (PVTG) కోందు, పొరజా మరియు గదబ తెగలకు చెందిన ఆదివాసీ రైతులు.

**అసలు సహకార సంఘం ఎందుకు?**

మేము జి. మాడుగుల మరియు చింతపల్లి మండలాల్లోని అత్యంత వెనుకబడిన ఆదిమ తెగల ప్రజలతో గత ఏడేళ్ళుగా పని చేస్తున్నాము. నిజానికి సంస్థకు వారితో గత ఇరవై ఏళ్ళుగా పరిచయాలు ఉన్నాయి. కోందు మరియు ఇతర ఆదివాసీ రైతులను ఆదివాసేతర వడ్డీ వ్యాపారులు లేక షావుకారులు కొంతమంది ప్రభుత్వ అధికారుల అండతో నిరంతరంగా దోపిడీ చేయడాన్ని ఇన్నేళ్ళుగా మేము గమనిస్తూనే ఉన్నాము. ఈ దోపిడీని అరికట్టడానికి ఇక్కడ చాలా చట్టాలే ఉన్నాయి. కానీ, వీటిని అమలు చేయవలసిన అధికార యంత్రాంగాలు మాత్రం కళ్ళు మూసుకొని ఉన్నాయి.

**కోందు మరియు ఇతర ఆదివాసీ రైతులను ఆదివాసేతర వడ్డీ వ్యాపారులు లేక షావుకారులు కొంతమంది ప్రభుత్వ అధికారుల అండతో నిరంతరంగా దోపిడీ చేయడాన్ని ఇన్నేళ్ళుగా మేము గమనిస్తూనే ఉన్నాము. ఈ దోపిడీని అరికట్టడానికి ఇక్కడ చాలా చట్టాలే ఉన్నాయి. కానీ, వీటిని అమలు చేయవలసిన అధికార యంత్రాంగాలు మాత్రం కళ్ళు మూసుకొని ఉన్నాయి.**



**కోందుల నేపథ్యం :** కోందులు, అత్యంత వెనుకబడిన ఆదిమ తెగలు (పి.వి.టి.జి.లు)గా గుర్తింపబడిన ఆదివాసీలు. వీరు అసలైతే ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం జిల్లా సరిహద్దుల్లో గల ఒరిస్సా రాష్ట్రంలోని కోరాపుట్ ప్రాంతానికి చెందినవారు. చారిత్రికంగా చూస్తే, కోందు లందరూ ఒకప్పుడు పర్లాకిమిడి రాజ్యంలో అంతర్భాగము. 1838 నాటి బ్రిటిష్ ప్రభుత్వ అణచివేత కారణంగా వీరంతా చెల్లాచెదురయ్యారు. ఇక దేశ స్వాతంత్ర్యానంతరం కూడా

**ఆశ బోధిస్తుంది, అవమానం బాధిస్తుంది.**

కోందులు 'అభివృద్ధి' ప్రాజెక్టుల పేరుతో ప్రభుత్వాలచే బలవంతంగా నిర్వాసితకు గురయ్యారు. దాంతో వీరంతా బ్రతుకుతెరువును వెతుక్కుంటూ, విశాఖ అటవీ ప్రాంతంలోకి వలస వచ్చేసారు. వీరు 'కుయి' అని పిలువబడే ఒక 'లిపి' లేని భాషను మాట్లాడుతారు.



పి.వి.టి.జి. ఆదివాసీలు విశాఖ ఏజెన్సీ ప్రాంతంలోని అటవీ భూముల్లో 'పోడు' వ్యవసాయాన్ని (స్లాష్ అండ్ బర్న్ ఫార్మింగ్) ప్రారంభించారు. అయితే 2006 సం.లో షెడ్యూల్డ్ తెగల మరియు ఇతర సంప్రదాయ అటవీ నివాసుల (అటవీ హక్కుల గుర్తింపు) చట్టం, 2006 (The Scheduled Tribes and other Traditional Forest Dwellers (Recognition of Forest Rights) Act, 2006) వచ్చేంత వరకూ, వీరంతా చట్టం దృష్టిలో అక్రమ చొరబాటుదారులుగానే పరిగణింపబడేవారు. సంస్థాగత పరపతి (క్రెడిట్) సదుపాయాలేమీ ఇక్కడ అందుబాటులో లేకపోవడం వల్ల వ్యవసాయంతో పాటు ఇతర చిన్నాచితక కుటుంబ అవసరాలకు సహా ప్రైవేట్ వడ్డీ వ్యాపారులపైనే వీరు పూర్తిగా ఆధారపడాలి.

**నూరు శాతం సేంద్రియం – సున్నా శాతం కర్బనాల విడుదల :** పి.వి.టి.జి. ఆదివాసీలు పంటలను ఏ విధమైన రసాయనిక విష ఎరువులు, పురుగుమందు విషాలు వినియోగించకుండా పండిస్తారు. ఈ ప్రాంత ఆదివాసీ రైతులంతా రసాయనాలు ఏమీ ఉపయోగించకుండా సనాతన (ఆదిమ) వ్యవసాయ పద్ధతులనే నేటికీ పాటిస్తారు. పి.వి.టి.జి.లు కొండవాలుల్లో చేసే సాగు మొత్తం పూర్తిగా శారీరక శ్రమ ద్వారానే చేస్తారు. నేడు మార్కెట్టును ఎంతో ప్రభావితం చేస్తున్న 'సేంద్రీయ' అన్న పదానికున్న విలువేమిటో వీరికి తెలియదు. 'సేంద్రీయ వ్యవసాయం' చేయడమనేది వారి సహజసిద్ధమైన వ్యవసాయ విధానం మాత్రమే. కాబట్టి నేటి పర్యావరణ పరివర్తనకు ఒక ప్రధాన కారణమైన కర్బనాలేవీ వీరి సాగు ద్వారా విడుదల కావు.


ఆదివాసేతర వడ్డీ వ్యాపారుల దోపిడీ ఈ విశాఖ ఏజెన్సీలో చాలా దారుణ స్థాయికి చేరుకొంది. చివరికి రాజ్యాంగం అమలులోనికి వచ్చిన తరువాత కూడా ఈ అరాచకాలకు అడ్డుకట్టకానీ, తనిఖీకానీ లేకుండా పోయింది. ఆదివాసీల రక్షణ కోసం చేసిన చట్టాలేవీ ఈ వడ్డీ వ్యాపారులకు వర్తించకుండా పోయాయి. ఆదివాసీ ప్రజలను దోపిడి చేయడంలో ఈ గిరిజనేతర వడ్డీ వ్యాపారులకు సహాయపడే వారు ఎక్కువ మందే ఉన్నారు.


**వడ్డీ వ్యాపారుల దోపిడి :** ఆదివాసేతర వడ్డీ వ్యాపారుల దోపిడీ ఈ విశాఖ ఏజెన్సీలో చాలా దారుణ స్థాయికి చేరుకొంది. చివరికి రాజ్యాంగం అమలులోనికి వచ్చిన తరువాత కూడా ఈ అరాచకాలకు అడ్డుకట్టకానీ, తనిఖీకానీ లేకుండా పోయింది. ఆదివాసీల రక్షణ కోసం చేసిన చట్టాలేవీ ఈ వడ్డీ వ్యాపారులకు వర్తించకుండా పోయాయి. ఆదివాసీ ప్రజలను దోపిడి చేయడంలో ఈ గిరిజనేతర వడ్డీ వ్యాపారులకు సహాయపడే వారు ఎక్కువ మందే ఉన్నారు. వారు :

1. గిరిజనేతర ప్రభుత్వ ఉద్యోగులు
2. ప్రభుత్వంలో ఉండే ఆదివాసీ ఉద్యోగులు
3. గిరిజనేతర మీడియా
4. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అనేక ఆదివాసీ మరియు ఆదివాసేతర నాయకులు



తాము తీసుకున్న అప్పును తిరిగి వడ్డీతో సహా డబ్బు రూపంలో కాకుండా, పండించిన పంట రూపంలో తిరిగి తీరుస్తామనే ఒకే ఒక షరతుపైనే పి.వి.టి.జి. ఆదివాసీలకు అప్పు లభిస్తుంది. తద్వారా వీరు పండించిన పంటనంతా షావుకార్లే దోచుకుపోతారు.

**షావుకార్లు మరియు వడ్డీ వ్యాపారుల దోపిడీ :** పి.వి.టి.జి ఆదివాసీలు సాధారణంగా మే, జూన్ నెలలో అప్పులు తీసుకుంటారు. తిరిగి దీన్ని డిశెంబరు, జనవరి నెలల్లో ఈ వడ్డీ వ్యాపారస్థునికి తాము పండించిన పంట రూపంలోనే జమ చేస్తారు. ఇటువంటి పరిస్థితుల్లో ఒక ఆదివాసీ రైతు ఒక ప్రైవేటు వడ్డీ వ్యాపారస్థుని



వద్ద రుణం తీసుకొన్నట్లయితే, ఈ వడ్డి వ్యాపారస్థుడు ఆ ఆదివాసీ రైతును అనేక రూపాల్లో మోసం చేసే అవకాశం ఉంది.

జూన్ నెలలో రూ. 500/- అప్పు తీసుకుంటే, డిసెంబరు నెలలో అంటే కేవలం ఏడు నెలల కాల వ్యవధికి రెట్టింపు రూ. 1,000/- తిరిగి చెల్లించాలి. వడ్డీ మరియు అసలు రెండూ కలిపి, రైతు తప్పనిసరిగా అతను పండించిన పంట రూపంలోనే తిరిగి చెల్లించాలి.

1. జూన్ నెలలో రూ. 500/- అప్పు తీసుకుంటే, డిసెంబరు నెలలో అంటే కేవలం ఏడు నెలల కాల వ్యవధికి రెట్టింపు రూ. 1,000/- తిరిగి చెల్లించాలి.
2. వడ్డీ మరియు అసలు రెండూ కలిపి, రైతు తప్పనిసరిగా అతను పండించిన పంట రూపంలోనే తిరిగి చెల్లించాలి.
3. పంట ధర విషయానికి వచ్చేసరికి ఆ ప్రాంతంలోని వడ్డీ వ్యాపారస్థులంతా కలసి సిండికేటుగా ఏర్పడి నిర్ణయించినదే ధర. అంటే వడ్డీ వ్యాపారస్థుడు నిర్ణయించిన ధరనే మార్కెట్ ధరగా రైతు భావించాలి.
4. కొలతల విషయానికి వస్తే, తప్పుడు కొలతలతో ('కుంచాల'తో కొలచి) పంట మొత్తం ఈ వ్యాపారస్థుడు దోచుకుపోతాడు.
5. వడ్డీ వ్యాపారస్థుడు ఇచ్చిన అసలు, వడ్డీ రెండింటి క్రింద పంటను కొలచిన తరువాత, ఇంకా మిగిలివున్న పంటను కూడా అదే ధరకు ఈ వడ్డీ వ్యాపారస్థునికే అమ్మాలి.
6. వడ్డీ వ్యాపారస్థుడు తన బాకీ జమ చేసుకోగా, మిగిలిన పంటకు అతనే విలువ కడతాడు. ఆ డబ్బును కూడా ఒకేసారి చెల్లించకుండా, వాయిదాల్లో రైతుకు చెల్లిస్తాడు, కానీ దీనికి ఎటువంటి వడ్డీ చెల్లించడు.



వ్యాపారస్థుల దోపిడీ ఉచ్చు నుండి ఆదివాసీలను రక్షించడానికి **'ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ప్రాంత వడ్డీ వ్యాపారస్థుల నియంత్రణ చట్టం'** జారీ చేయబడింది. ఈ చట్టం ప్రకారం -

- ★ వడ్డీ వ్యాపారస్థులు ఆదివాసీలతో వ్యాపారం చెయ్యాలంటే ఆ జిల్లా కలెక్టరు నుండి తప్పక అనుమతి పొందాలి.
- ★ ఈ అనుమతిని ఏ సంవత్సరానికా సంవత్సరం పునరుద్ధరించుకోవాలి.
- ★ అసలు మరియు వడ్డీ రెండింటినీ కూడా కేవలం నగదు రూపంలోనే వసూలు చేయాలి.
- ★ అప్పు క్రింద వ్యాపారస్థుడు భూమిని కబ్జా చేయరాదు. (ఆక్రమించరాదు).
- ★ చట్టం నిర్ణయించిన పరిమితికి మించి వడ్డీ వసూలు చేయకూడదు.

వడ్డీ వ్యాపారస్థులు ఆదివాసీలతో వ్యాపారం చెయ్యాలంటే ఆ జిల్లా కలెక్టరు నుండి తప్పక అనుమతి పొందాలి. ఈ అనుమతిని ఏ సంవత్సరానికా సంవత్సరం పునరుద్ధరించుకోవాలి. అసలు మరియు వడ్డీ రెండింటినీ కూడా కేవలం నగదు రూపంలోనే వసూలు చేయాలి.

వడ్డీ వ్యాపారస్థుడు తన వ్యాపారానికి సంబంధించి లిఖిత పూర్వక రికార్డును నిర్వహించాలి, దాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు తనిఖీ నిమిత్తం సమర్పిస్తుండాలి. అలాగే రైతుల నుండి ఏవైనా వస్తువులను కొనుగోలు చేస్తునప్పుడు ప్రభుత్వ తూనికలు మరియు కొలతల విభాగంచే ఆమోదించబడిన తూనిక పరికరాలను మాత్రమే వినియోగించాలి. కానీ ఈ చట్టాలు ఇక్కడా ఏ మాత్రం అమలు కావడం లేదు.

**మార్కెట్ ఆధిపత్యము :** ఆదివాసీలు పండించే పంటల మార్కెటింగ్ మొత్తం పూర్తిగా గిరిజనేతర వడ్డీ వ్యాపారస్థుల చేతిలోనే వుంది. అయితే, ఈ పంటంతా ఈ వడ్డీ వ్యాపారస్థుల నుండి ఎక్కడికి పోతుంది? దాని అసలు రూపం లేక వస్తు రూపంలోకి మారేటప్పటికి వారి పంటకు ఎంత ధర పలుకుతుంది? ఇవేవీ ఈ ఆదివాసీలకు అంతు చిక్కని ప్రశ్నలు. ఈ వడ్డీ వ్యాపారుల వ్యవస్థలో, విధానాల్లో ఎన్నో లోపాలు ఉన్నాయి. పసుపు, పిప్పళ్ళు, రాజమా వంటి పంటలన్నిటినీ కొంతమంది స్వల్పకాలిక గిరిజనేతర వర్తకులు మరియు వడ్డీ వ్యాపారస్థులు కొనుక్కుపోతారు. కొంతమంది ఆదివాసీలు వారికి తెలిసే



ఊరి ఊరి పడమట - ఉత్తరాన గట్ల, జాతరి పడమట జమ్మగడ్డ మీద, పోతురాజు గుడ్డు పెట్టె? (సూర్యుడు)

ఈ దోపిడీ వ్యవస్థకు సహాయపడుతుంటారు.

**మా సహకార సంఘం ప్రారంభం :** ఇటువంటి నేపథ్యంలో ఈ ప్రాంత చరిత్రలోనే మొట్టమొదటిసారిగా, ఈ వ్యాపార రంగంలో ఏరకమైన కనీస పరిజ్ఞానం గానీ, అనుభవంగానీ లేని ఆదివాసీ రైతుల సహకార సంఘం (కో ఆపరేటివ్ సొసైటి) 2015లో ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని, ఆదివాసీలు సాగు చేసే స్థానిక సేంద్రీయ పంటలతో బహిరంగ మార్కెట్టులోకి దిగింది. ప్రారంభ ప్రయత్నంగా 'రాజమా' పిక్కలు కొని, అమ్మాలని నిర్ణయించింది. అయితే ఉత్పత్తుల కొనుగోలు విషయంలో గిరిజనేతర వ్యాపారస్థుల్లా కాకుండా, కొన్ని మార్గదర్శక సూత్రాలకు, ప్రమాణాలకు కట్టుబడి వ్యాపారం చేయాలని నిర్ణయించింది. అవి :

1. ప్రభుత్వ ఆమోద ముద్ర / మోరు వేయబడిన తూనిక యంత్రాలను మాత్రమే ఉపయోగించాలి.
2. రైతు తన పంటను సంఘానికి అప్పగించగానే ఆ సరకుకు ధర కట్టి, అందులో సగం డబ్బును వెంటనే రైతుకు చెల్లించాలి. సంఘం తీసుకున్న మొత్తం సరుకు, దాని విలువ (ధర), చెల్లించిన డబ్బు, ఇంకా బాకీ వున్న మొత్తం మొదలగు వివరాలన్నిటితో రైతుకు ఒక రశీదును ఇవ్వాలి.
3. మిగిలిన సొమ్మును ఒక నెల లోపల ఆ రైతుకు చెల్లించాలి.
4. లిఖిత పూర్వకమైన 'చెల్లింపు' బిల్లును రైతుకు ఇవ్వాలి.

ఆదివాసీ రైతుల సహకార సంఘం (కో ఆపరేటివ్ సొసైటి) 2015లో ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని, ఆదివాసీలు సాగు చేసే స్థానిక సేంద్రీయ పంటలతో బహిరంగ మార్కెట్టులోకి దిగింది. ప్రారంభ ప్రయత్నంగా 'రాజమా' పిక్కలు కొని, అమ్మాలని నిర్ణయించింది. అయితే ఉత్పత్తుల కొనుగోలు విషయంలో గిరిజనేతర వ్యాపారస్థుల్లా కాకుండా, కొన్ని మార్గదర్శక సూత్రాలకు, ప్రమాణాలకు కట్టుబడి వ్యాపారం చేయాలని నిర్ణయించింది.



**ఈ క్రమంలో ఎదురైన ఇబ్బందులు :** ఏ వ్యాపారం చెయ్యాలన్నా ముందు మనకు డబ్బు కావాలి. కోఆపరేటివ్ పిలుపు మేరకు కొంతమంది సహృదయులు స్పందించి, వడ్డీలేని అప్పులివ్వడానికి ముందుకొచ్చారు. అలాగే సొసైటీ మరికొన్ని మార్గాల ద్వారా తనకు కావలసిన డబ్బును ప్రోగుచేసింది. అవి :

| | | |
|---|---|---|
| ✬ వడ్డీలేని ఋణాలు | - | 70,000.00 |
| ✬ ఎస్.పి.సి.ఎల్. ఋణం | - | 1,00,000.00 |
| ✬ సభ్యత్వ రుసుము | - | 5,000.00 |
| ✬ ఇతర మార్గాల నుంచి | - | 82,000.00 |

ఏ వ్యాపారం చెయ్యాలన్నా ముందు మనకు డబ్బు కావాలి. కోఆపరేటివ్ పిలుపు మేరకు కొంతమంది సహృదయులు స్పందించి, వడ్డీలేని అప్పులివ్వడానికి ముందుకొచ్చారు.

**'రాజమా' వ్యాపార అనుభవం :** సాధారణంగా రాజమా పంట డిసెంబరు నెలలో మార్కెట్టులోకి రావడం ప్రారంభం అవుతుంది. వ్యాపారస్థులు, 2014 డిశంబరు మొదటి వారమంతా కిలో రాజమా రూ. 50/- చొప్పున కొన్నారు. ఆ వెంటనే రూ. 48/-కి, ఆ తరువాత రూ. 46/-కి రేటు తగ్గించేసారు. ఈ లోగా మన కోఆపరేటివ్ సొసైటీ మూడు కొనుగోలు కేంద్రాలను తెరచి, కేజీ రాజమా రూ. 50/- చొప్పున కొనడం ప్రారంభించింది. చాలామంది ఆదివాసీ రైతులు తమ సరకును సంఘానికి అమ్మడానికి ముందుకొచ్చారు. కానీ వివిధ పరిమితుల వల్ల 4 లక్షల రూపాయలకు మించి సరకు కొనరాదని సంఘం నిర్ణయించింది. కాబట్టి కేవలం కొద్దిమంది రైతుల దగ్గర నుండి, అదీ చాలా తక్కువ మొత్తంలోనే పంటను సంఘం కొనగలిగింది.



సంఘానికి తమ పంటను అమ్మిన ఆ కొద్దిమంది రైతులకు ముందుగా చెప్పినట్లు సగం డబ్బు వెనువెంటనే చెల్లించబడింది. రైతులు తాము అమ్మిన పంటకు మొదటిసారిగా బిల్లును పొందారు. పంటను 'కుంచం'తో కొలచిన

దానికి, సీలు వేయడానికి 'కాటా'తో కొలచిన దానికి గల తేడాను రైతులు చాలా స్పష్టంగా గ్రహించగలిగారు.

గిరిజనేతర వ్యాపారస్తులు ఎన్నో దశాబ్దాలుగా ఈ వ్యాపారం చేస్తున్నారు. వారికి వ్యాపారంలో చిట్కాలు చాలా బాగా తెలుసు. అంతేకాకుండా, వారు తప్పుడు తూకాల వంటి మోసపూరిత వ్యూహాలు అనేకం ఉపయోగిస్తారు. కానీ, ఈ సహకార సంఘ సభ్యులకు, వారికి సహకరిస్తున్న వారికి ఇది పూర్తిగా ఒక క్రొత్త వ్యవహారము.

**వ్యాపారంలో అనుభవ రాహిత్యము :** గిరిజనేతర వ్యాపారస్తులు ఎన్నో దశాబ్దాలుగా ఈ వ్యాపారం చేస్తున్నారు. వారికి వ్యాపారంలో చిట్కాలు చాలా బాగా తెలుసు. అంతేకాకుండా, వారు తప్పుడు తూకాల వంటి మోసపూరిత వ్యూహాలు అనేకం ఉపయోగిస్తారు. కానీ, ఈ సహకార సంఘ సభ్యులకు, వారికి సహకరిస్తున్న వారికి ఇది పూర్తిగా ఒక క్రొత్త వ్యవహారము. అందువల్ల ప్రతిదీ స్వయంగా ప్రయత్నించి, లాభమో, నష్టమో తెలుసుకోవలసిన పరిస్థితి. షావుకార్లు ముందు కేజీ రాజమా రూ. 50/- ప్రకటించి, వరుసగా రూ. 48/-కి, రూ.46/-కి తగ్గించివేశారు. కానీ కోఆపరేటివ్ మాత్రం మొదటి రేటుపైనే నిలబడాల్సి వచ్చింది. పైగా సరుకును సరియైన తూకాలతో కొలిచి తీసుకోవడం కూడా జరిగింది.

రాజమాను రైతులు రాళ్ళు, రప్పలు మరియు ఇతర చెత్తచెదారంతో కలగలిపి తెచ్చారు. సంఘం ఆ చెత్తతోనే వాటిని కొనేసింది. సంఘం మూడు చోట్ల కొనుగోలు కేంద్రాలను తెరచి, అంతిమంగా వీటన్నిటిని 'సాదేకు' అనే ఒక గ్రామానికి చేరవేసి అక్కడ శుభ్రంచేయడం, ఎండబోయడం లాంటివి చేసింది. సొంత గిడ్డంగులు లేక వాటికి అద్దె చెల్లించడం, సరుకునంతా ఒక దగ్గరకు రవాణా చేయడం, శుభ్రం చేయడం ఇదంతా ఒక ఎత్తయితే, వాటిని ఎండబోయడం వల్ల గింజల బరువు తగ్గి, పోవడం వల్ల కూడా కొంత నష్టం వచ్చింది.



| | | | |
|---|---|---|---|
| 1. | కొనుగోలు చేసిన మొత్తం రాజమా | - | 4851 కేజీలు × 50 =242.250-00 |
| 2. | శుభ్రం చేసి తొలగించిన వ్యర్థాలు | - | 321 కేజీలు × 50 = 15,690-00 |
| 3. | ఆరుదల వల్ల తగ్గిన భరువు | - | 178 కేజీలు × 50 = 8,900-00 |
| | | | (నష్టం=490 కేజీలు × 50 = 24,500-00 |

ఆరుదల వల్ల నష్టం వచ్చిన రూ. 24,500 కాకుండా, 'సాదేకు' లో సరుకును శుభ్రం చేయడానికి కూలీ క్రింద మరో 19,300 రూ.లు ఖర్చు అయ్యింది. ఈ రెండూ కలిపితే రూ. 43,800/- నష్టం వచ్చింది. అంటే ఒక కేజీకి 7-00 రూ.లు అదనంగా ఖర్చు అయ్యింది. అలాగే సంఘానికి ఒక్క రిజిస్ట్రేషన్ తప్పా ఇతరత్రా లైసెన్సులేవీ లేని కారణంగా రాజమాను హైదరాబాదు పంపించడానికి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా ప్రభుత్వాలు రెండింటికీ కొంత పన్ను చెల్లించాల్సి వచ్చింది.

ఆరుదల వల్ల నష్టం వచ్చిన రూ. 24,500 కాకుండా, 'సాదేకు' లో సరుకును శుభ్రం చేయడానికి కూలీ క్రింద మరో 19,300 రూ.లు ఖర్చు అయ్యింది. ఈ రెండూ కలిపితే రూ. 43,800/- నష్టం వచ్చింది. అంటే ఒక కేజీకి 7-00 రూ.లు అదనంగా ఖర్చు అయ్యింది.

| | | | |
|---|---|---|---|
| 1. | ఆంధ్రప్రదేశ్‌లో కొనుగోలు పన్ను | - | రూ. 16,200/- |
| 2. | తెలంగాణాలో అమ్మకపు పన్ను | - | రూ. 14,000/- |
| | మొత్తం | - | రూ. 30,200/- |

చివరకు ఎలాగైతే 4000 కేజీల 'రాజమా'ను సంఘం సహజ ఆహారం ప్రొడ్యూసర్స్ కంపెనీ ద్వారా సేఫ్ హార్వెస్ట్ కంపెనీకి అమ్మగలిగింది.

**సాధించిన విజయాలు :**

- మొట్ట మొదటిసారి ఆదివాసీ రైతులు తమ పంటను షావుకార్లకు కాకుండా బహిరంగ మార్కెట్టులో అమ్మకోగలిగారు.
- ఆదివాసీ యువ రైతుల మధ్య ఇది ఒక గొప్ప ఆత్మ విశ్వాసాన్ని నెలకొల్పింది.



**ఆసనాలు వేస్తే పాసనాలు పుట్టినట్లు**

⇨ మొట్ట మొదటిసారి వారు తమ ఉత్పత్తిని సరియైన పద్ధతిలో తూకం వేయగలిగారు. అసలైన ధరకు పంటను అమ్మగలిగారు.

⇨ రైతులకు సహకార సంఘం, గిరిజనేతర వ్యాపారస్తుల కన్నా కేజీకి రూ. 2/- చొప్పున అదనంగా చెల్లించింది. ఇక్కడ ఈ రకమైన పరిస్థితి సంభవించడం ఇదే మొదటిసారి.

⇨ మొట్ట మొదటిసారిగా రైతులు తాము అమ్మిన పంటకు రశీదు పొందగలిగాడు.

⇨ ముందుగా చేసిన వాగ్దానం ప్రకారం ఆదివాసీ రైతులందరికీ ఫిబ్రవరి, 16వ తేదీకల్లా మిగిలిన సొమ్ము మొత్తం చెల్లించబడింది.



**నేర్చుకొన్న పాఠాలు మరియు భవిష్యత్తు ప్రణాళికలు :** కొద్దిపాటి ఆర్థిక వనరులతో చేసిన ఈ చిన్న ప్రయత్నం మాకు చాలా పాఠాలు నేర్పింది. కాబట్టి, వచ్చే సంవత్సరం ఇదే రాజమా వ్యాపారం మరింత సమర్థవంతంగా చేయగలమనే నమ్మకం వచ్చింది. భవిష్యత్తులో 'పసుపు' మార్కెటింగులో కూడా ప్రవేశించాలనే ఆలోచనలు ఉన్నాయి.

**మా ముందున్న సవాళ్ళు :**

1. ప్రధానమైన సమస్య పెట్టుబడి. కనీసం 5 లక్షలైనా ప్రోగుచేయ గలిగినట్లయితే, మేము 10 లక్షల వ్యాపారం చేయగలుగుతాము.
2. వివిధ రకాల లైసెన్సులను/ రిజిస్ట్రేషన్లను పొందడం మరో సమస్య.
3. సంఘ కార్యనిర్వాహక మండలి (బోర్డ్) సభ్యులకు అవసరమైన నైపుణ్యాలన్నిటినీ మెరుగు పరచడం, బోధించడం కూడా ఒక సమస్యే.
4. జి. మాడుగుల మండల ప్రధాన కేంద్రంలో ఒక గిడ్డంగి (స్టోరేజ్ పాయింట్) ని ఏర్పాటు చేయడం కూడా అవసరం.

రైతులకు సహకార సంఘం, గిరిజనేతర వ్యాపారస్తుల కన్నా కేజీకి రూ. 2/- చొప్పున అదనంగా చెల్లించింది. ఇక్కడ ఈ రకమైన పరిస్థితి సంభవించడం ఇదే మొదటిసారి. మొట్ట మొదటిసారిగా రైతులు తాము అమ్మిన పంటకు రశీదు పొందగలిగాడు. ముందుగా చేసిన వాగ్దానం ప్రకారం ఆదివాసీ రైతులందరికీ ఫిబ్రవరి, 16వ తేదీకల్లా మిగిలిన సొమ్ము మొత్తం చెల్లించబడింది.

**మొదటి సర్వసభ్య సమావేశం (మహా జన సభ) :** 18-5-2016 తేదీన కో-ఆపరేటివ్ మొదటి సర్వ సభ్య సమావేశం జి. మాడుగుల మండల ప్రధాన కేంద్రానికి దాదాపు 45 కి.మీ. దూరంలో గల ఒక మారుమూల కొండు ఆదివాసీ గ్రామమైన "గానుగ రోలు" లో మహిళలతో సహా 150 మంది ఆదివాసీ రైతులతో జరిగింది. నిజానికి మొదటి సమావేశాన్ని చుట్టుప్రక్కల గ్రామాల ఆదివాసీ రైతులతో సహా కనీసం 300 మందితో ఆనందోత్సాహాలతో, మహాట్టహాసంగా జరపాలని గ్రామ కమిటి సభ్యులు దాదాపు వారం రోజుల పాటు శ్రమించి, కర్రలు, మట్టితో, ఒక మంచి వేదికను, పచ్చి రొట్టతో ఒక పెద్ద పందిరిని నిర్మించారు. అయితే, అప్పటి వరకూ నిప్పులు చెరిగే ఎండ కాస్తా మాయమై, అనుకోని అతిథిలా అకస్మాత్తుగా వచ్చిన భారీ వర్షం వారి ఉత్సాహంపై నీళ్ళు చల్లింది. ఏది ఏమైనా వర్షం హర్షదాయకమేనని భావించి, ఆ జోరు వానలోనే నిలబడి సమావేశాన్ని నిర్వహించాము.

ఈ సమావేశానికి రావలసివున్న ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి అనివార్య కారణాల వల్ల రాలేకపోయినందుకు చింతిస్తూ సహకార సంఘానికి తన అభినందనలు పంపారు. దీనికి పలువురు అధికార, అనధికార ప్రతినిధులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మాడుగుల తాసీల్దారుగారు మాట్లాడుతూ, ఇంత మారుమూల ప్రాంతంలో ప్రత్యేకించి పి.వి.టి.జి. ఆదివాసీలతో ఒక సహకార సంఘాన్ని స్థాపించడంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ (ఎ.పి.వి.వి.యు.) చేసిన కృషిని, పడ్డ శ్రమను ఎంతగానో కొనియాడారు. ఆయన వాణిజ్య పంటలను కాకుండా, ప్రజలకు ఆహార భద్రతను కల్పించే చిరుధాన్యాలను పండించాలని రైతులకు సలహా ఇచ్చారు. నేడు ఆదివాసీ సమాజాల్లో అత్యంత ప్రమాదకారి, మహమ్మారిగా మారిన సారా తయారీ, వినియోగాలకు పూర్తి దూరంగా ఉండాలని ఆదివాసీలను కోరారు. తమ కార్యకలాపాలను మరింత విస్తృత పరచుకోవడానికి వీలుగా, తమ ఉత్పత్తుల నిల్వ & ప్రాసెసింగులకు ఒక భవనాన్ని







సమావేశ మందిరాన్ని నిర్మించుకొనేందుకు 1 ఎకరా ప్రభుత్వ భూమిని తమకు కేటాయించమని సంఘ సభ్యులు చేసిన అభ్యర్థనకు ఈయన సానుకూలంగా స్పందించారు.

శక్తి స్వచ్ఛంధ సంస్థ డైరెక్టర్ డా. శివరామ కృష్ణ గారు, ఈ ప్రాంత ఆదివాసిలతో తనకున్న అనుబంధాన్ని, అనుభవాలను ఈ సందర్భంగా గుర్తుచేసుకొన్నారు. సహకార సంఘాన్ని నడపడంలో ఆదివాసీల నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా గిరిజనేతరుల దోపిడీ నుండి వీరిని రక్షించవలసిన అవసరం ఎంతైనా వుందని చెప్పారు. నేషనల్ కౌన్సిల్ ఫర్ లేబర్ సంఘం నుండి పి. చెన్నయ్యగారు సహకార సంఘాల యొక్క స్పూర్తిని ప్రయోజనాలను కాపాడడంలో సభ్యుల పాత్రను వివరించారు. ఎస్.ఎ.పి.ఎం. ప్రతినిధి బి. రామకృష్ణ రాజు గారు ఇంత ధారాళమైన వర్షంలో కూడా ఎంతో బాగా సమావేశ ఏర్పాట్లు చేసిన సభ్యులను అభినందించారు. వీరికి అవసరమైన పూర్తి సహాయసహకారాలను అందించవలసినదిగా సమావేశానికి హాజరైన అధికారులందరినీ ఆదివాసీల తరపున కోరారు.

**ఎ.పి.వి.వి.యు. నుండి పి.ఎస్. అజయ్ కుమార్ సంఘ సభ్యులను ఉద్దేశించి, "రాజమా ప్రస్తుతం ఇథోఫియా, చైనా దేశాల నుండి మన కన్నా తక్కువ ధరకు ఇండియన్ మార్కెట్లకు వరదలా వచ్చి పడిపోతుంది. కాబట్టి మన ఆదివాసీ రైతులు పండించే రాజమాకు భవిష్యత్తులో గడ్డు పరిస్థితి ఎదురవుతుంది. ముందుగా మనం జాగ్రత్త పడాలి. మార్కెట్టు మార్పులతో సంబంధంలేని, స్థానికంగా డిమాండు లభించే పంటలనే మనం పండించాలి" అని రైతులను హెచ్చరించారు.**

ఎ.పి.వి.వి.యు. నుండి పి.ఎస్. అజయ్ కుమార్ సంఘ సభ్యులను ఉద్దేశించి, "రాజమా ప్రస్తుతం ఇథోఫియా, చైనా దేశాల నుండి మన కన్నా తక్కువ ధరకు ఇండియన్ మార్కెట్లకు వరదలా వచ్చి పడిపోతుంది. కాబట్టి మన ఆదివాసీ రైతులు పండించే రాజమాకు భవిష్యత్తులో గడ్డు పరిస్థితి ఎదురవుతుంది. ముందుగా మనం జాగ్రత్త పడాలి. మార్కెట్టు మార్పులతో సంబందంలేని, స్థానికంగా డిమాండు లభించే పంటలనే మనం పండించాలి" అని రైతులను హెచ్చరించారు. ఒక ఉత్పత్తికి కొద్దిగా అదనపు విలువను జోడించడం ద్వారా ఎక్కువ వరకు ముఖ్యంగా మహిళలు ఎలా సంపాదించవచ్చో ఆయన వివరించారు. గిరజనేతర వ్యాపారస్తులు తప్పుడు తూకాలతో గిరిజనులను మోసం చేస్తుండగా, సంఘం చట్టబద్ధమైన తూనికలు ఉపయోగిస్తుందని అన్నారు. సభ్యులకు వారు సేంద్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేస్తున్నట్లుగా త్వరలోనే సర్టిఫికెట్టులు పంచిపెడతామని అన్నారు.

"మన్నెంలో" మల్లిక్, చక్రదర్ బుద్ధా (సమాలోచన), వెంకట్వేరరావు (సి.ఎస్.ఎ.) మరియు వ్యవసాయ అధికారి (ఎ.ఒ.) మొ. వారు ఈ కోఆపరేటివ్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. 2015-16 సంవత్సరానికి కోఆపరేటివ్ ఆడిట్ రిపోర్టును శ్రీనివాసరావు (సి.ఎస్.ఎ.) సమర్పించారు. జమా ఖర్చుల స్టేట్మెంట్స్, నిర్వహణా బాధ్యతల మార్పులకు సంబందించిన తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ప్రస్తుత (2016-17) సంవత్సరానికి కోఆపరేటివ్ బాధ్యతలను 'వంతాల రాజు' నుండి 'సీదరి శ్రీను' స్వీకరించాడు. గ్రామస్తుల కరతాళ ధ్వనుల మధ్య సీదరి శ్రీను "కుయి" భాషలో తన సందేశం వినిపించారు. సంఘం సాకారం కావడంలో హైదరాబాదు నుండి వచ్చిన రాజేష్ మరియు యశ్వంత్‌లు చేసిన గొప్ప కృషిని సభ్యులంతా ముక్త కంఠంతో అభినందించారు.



మహా జన సభ అనంతరం జి. మాడుగుల తాసిల్దారు గారు "గానుగ రోలు" గ్రామంలో ఎస్.ఆర్. శంకరం గారి జ్ఞాపకార్థం క్రొత్తగా ఏర్పాటు చేసిన "శంకరన్ తాత ఆటల బడి"ని ప్రారంభించారు. పిల్లలు ఆటపాటల ద్వారా ఇక్కడ తాము నేర్చుకొంటున్న చదువును అందరి ముందు ప్రదర్శించి చూపారు.



**– సీదరి శ్రీను,** ఎ.పి.వి.వి.యు.
మొబైల్ 8330989457

ఊరికి పోరా వున్న, అడవికి పోరా అన్నా, చేనుకు బోరా చెన్నా? (దుడ్డు కర్ర)



## ఎ.పి.లో గిరిజనుల క్రూరమైన అణచివేత

ఆదివాసీల భూమి హక్కుల పరిరక్షణా ప్రమాణాలను ఖచ్చితంగా అమలుపర్చాల్సిన ఆదివాసీ అభివృద్ధి సంస్థల సమర్థత మరియు పనితీరుపై ఒక తీవ్రమైన ఆందోళనను కలుగుతుంది. ప్రస్తుతం గత కొద్దిరోజుల క్రితం, పశ్చిమ గోదావరి జిల్లా ఏజన్సీ ప్రాంతంలో ఒక ఆదివాసీ మహిళపై జరిగిన దాడి ఇందుకు ఒక ప్రత్యక్ష ఉదాహరణ.

★ ఎల్.టి.ఆర్. 1 ఆఫ్ 70 ప్రకారం ఆదివాసీ భూములపై ఆదివాసేతరులకు ఎటువంటి హక్కులు ఉండవు.

★ దశాబ్దకాలంగా గడిచిపోయినా అధికారులు ఆ ఆదివాసీ మహిళకు భూమిని తిరిగి ఇప్పించలేకపోయారు.

**వివరాలలోకి వెళితే...**

చోడెం దుర్గ, సి.పి.ఐ. (ఎం) అనుబంధ సంస్థ అయిన "ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం"నకు చెందిన ఆదివాసీ మహిళ మరియు భూమి హక్కుల సాధనా కార్యకర్త. ఈమె పశ్చిమ గోదావరి జిల్లా షెడ్యూల్డ్ ప్రాంతాలలో గిరిజనేతరుల భూ ఆక్రమణల వ్యతిరేక పోరాటానికి నాయకత్వం వహిస్తూ, ఫలితంగా అనేక క్రిమినల్ కేసులను ఎదుర్కొంటుంది. పైగా గిరిజనేతరుల మోసాలకు మరియు పక్షపాత రెవిన్యూ పాలనా వ్యవస్థల వేధింపులు, దోపిడీలకు స్వయంగా బలైన ఒక బాధితురాలు.

ఆమె చెప్పిన వివరాల ప్రకారం, సర్వే నెం. 1469 క్రింద ఒక చోట 4.72 ఎకరాలు, మరోచోట 6 ఎకరాలు, అలాగే మరో సర్వే నెం. 572/1 క్రింద 5.56 ఎకరాల భూమిని చట్ట వ్యతిరేకంగా ఆక్రమించిన గిరిజనేతరులపై పశ్చిమ గోదావరి జిల్లా, కోట రామచంద్రాపురం స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (ట్రైబల్ వెల్ఫేర్) కోర్టులో ఈమె ఒక పిటీషన్ (ఎస్.ఆర్.నెం. 15/2005) వేసింది. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన బుట్టాయగూడెం మండలంలోని తూర్పురేకుల గుంట గ్రామంలో ఈ వివాస్పద భూమి వుంది.

భూమి బదిలీ నియంత్రణలు 1 ఆఫ్ 70 ప్రకారం ఈమె వాదనను అంగీకరిస్తూ, సర్వే నెం. 1469లోని 4.72 ఎకరాల విస్తీర్ణం గల భూమిని తక్షణం ఆ గిరిజనేతరుల నుండి స్వాధీనం చేసుకొని, ఈమెకు అప్పగించాల్సిందిగా కోర్టు బుట్టాయగూడెం తాసీల్దారును 2006 సం.లో ఆదేశించింది. అయితే సదరు తాసీల్దారు గత దశాబ్దకాలంగా ఈ ఉత్తర్వును

**భూమి బదిలీ నియంత్రణలు 1 ఆఫ్ 70 ప్రకారం ఈమె వాదనను అంగీకరిస్తూ, సర్వే నెం. 1469లోని 4.72 ఎకరాల విస్తీర్ణం గల భూమిని తక్షణం ఆ గిరిజనేతరుల నుండి స్వాధీనం చేసుకొని, ఈమెకు అప్పగించాల్సిందిగా కోర్టు బుట్టాయగూడెం తాసీల్దారును 2006 సం.లో ఆదేశించింది. అయితే సదరు తాసీల్దారు గత దశాబ్దకాలంగా ఈ ఉత్తర్వును పట్టించుకోకుండా ఉదాసీనంగా కూర్చొన్నాడు.**

పట్టించుకోకుండా ఉదాసీనంగా కూర్చొన్నాడు.

ఏకంగా ఒక దశాబ్దకాలం పాటు కోర్టు ఉత్తర్వులను అమలు చేయకుండా ఉండడం అంటే ఏజన్సీ ప్రాంతాల్లో ప్రత్యేకించి ఆదివాసీల రక్షణ కోసం జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకూ వివిధ స్థాయిల్లో ఏర్పాటు చేయబడిన వివిధ న్యాయ వ్యవస్థల మరియు పర్యవేక్షణా విధానాల నిష్ఫలత్వం గురించి చెప్పడానికి ఇంతకంటే ఉదాహరణలు ఇంకేమి కావాలి? అయితే గ్రామంలోని ఇతర మహిళల మద్దతుతో తనకు అనుకూలంగా వచ్చిన కోర్టు ఉత్తర్వును తక్షణం అమలు జరపాలని కోరుతూ, ఏప్రిల్ నెలలో మరో క్రొత్త దరఖాస్తును కోర్టుకు సమర్పించింది.

ఏకంగా ఒక దశాబ్దకాలం పాటు కోర్టు ఉత్తర్వులను అమలు చేయకుండా ఉండడం అంటే ఏజన్సీ ప్రాంతాల్లో ప్రత్యేకించి ఆదివాసీల రక్షణ కోసం జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకూ వివిధ స్థాయిల్లో ఏర్పాటు చేయబడిన వివిధ న్యాయ వ్యవస్థల మరియు పర్యవేక్షణా విధానాల నిష్ఫలత్వం గురించి చెప్పడానికి ఇంతకంటే ఉదాహరణలు ఇంకేమి కావాలి?

ఈసారి తాసీల్దారు కావాలనే కోర్టు ఉత్తర్వులో ఉన్న ఈ 4.72 ఎకరాలకు సరిహద్దులు ఎక్కడో చూపించాలంటూ ఈమెను ఇరకాటంలో పెట్టాడు. నిరక్షరాస్యురాలైన ఈమెకు ఏమి చెయ్యాలో తోచక, ఉత్తర్వుల అమలు విషయంలో తనకు తాసీల్దారు నుండి ఎదురవుతున్న ఇబ్బందులను వివరిస్తూ మరోసారి ఎస్.డి.సి. కోర్టును ఆశ్రయించింది. ఈ సారి ఎస్.డి.సి. కోర్టు తాసీల్దారునే ఒక ఫీల్డ్ సర్వే నిర్వహించి, ఈ 4.72 ఎకరాలకు ప్రత్యేకంగా సరిహద్దులు నిర్ణయించమని, వెంటనే ఈ భూమిని భాదితురాలుకి అప్పగించమని మరలా తాసీల్దారుకు ఆదేశాలు ఇచ్చింది.

కోర్టు ఉత్తర్వు అమలు కోసం ఈమె ఇలా ఎన్నిసార్లు అభ్యర్థనలు చేసినా కూడా జిల్లా పాలనా యంత్రాంగం ప్రత్యేకించి తాసీల్దారు ఏ మాత్రం స్పందించ లేదు. ఉత్తర్వుల అమలులో, న్యాయ పరిపాలనాధికారులు దశాబ్దికాలంగా ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యాన్ని ఇంత కాలంగా సహించిన దుర్గ నిరాశ, నిస్పృహలతో ఇక ఓపిక పట్టలేక ఒక్కసారిగా తెగించి, కొంత మంది తోటి ఆదివాసీ మహిళను కలుపుకొని తన భూమిలోకి అడుగుపెట్టి, మామిడి చెట్లకున్న కాయలను కోసుకొని ఇంటికి తెచ్చుకొంది. ఈ విధంగా ఆదివాసీలు అధికారుల ఉదాసీనత, గిరిజనేతరుల దోపిడి పట్ల తమకున్న తీవ్ర అసహనాన్ని వ్యక్తపరిచారు.

దీంతో ఈ గిరిజనేతరులు, వారి మద్దతుదారులు కలసి, మే 17వ తేదిన (2016) వీరి గ్రామమైన తూర్పురేకుల కుంటలోని ఆదివాసీలపై క్రూరంగా దాడిచేసి, ఆ మామిడిపళ్ళను చెల్లాచెదురుగా విసిరిపారేశారు. ఈ దాడిలో ఈ ఆదివాసీ మహిళ దుర్గ తీవ్రంగా గాయపడింది. ఫలితంగా బుట్టాయగూడెం పోలీస్ స్టేషన్‌లో గిరిజనేతరులకు వ్యతిరేకంగా ఆమె ఒక కేసు (సి.ఆర్. నెం. 86/2016) నమోదు చేసింది. ఈ కథను నిశితంగా పరిశీలిస్తే, షెడ్యూల్డ్ ప్రాంతాలలో అడుగడుగునా అస్తవ్యస్తమైన రెవిన్యూ పరిపాలనకు ఇదొక ప్రత్యక్ష ఉదాహరణగా కన్పిస్తుంది. ఈ ప్రాంతాల్లో ఆదివాసీ భూమి చట్టాలను సరిగా అమలు జరపకపోవడమే ఇక్కడ ఈ అనవసర భూమి తగాదాలు అంతకంతకూ పెరిగిపోతున్నాయని కూడా తెలుస్తుంది.

ఇక్కడి గిరిజనేతరుల చేతుల్లో ఉన్న భూమి విస్తీర్ణాన్ని కనుక మనం చూస్తే, ఇక్కడి న్యాయ పరిపాలనాధికారుల నిర్లక్ష్యం ఎవరికైనా ఇట్టే తెలిసిపోతుంది. షెడ్యూల్డ్ ప్రాంతాలలో ఆదివాసీల చేతిలో వున్న భూమి అధికారిక లెక్కల ప్రకారమే కేవలం **58.50** శాతం కాగా, మిగిలిన భూమంతా గిరిజనేతరుల చేతిలోనే వుంది.

ఇక్కడి గిరిజనేతరుల చేతుల్లో ఉన్న భూమి విస్తీర్ణాన్ని కనుక మనం చూస్తే, ఇక్కడి న్యాయ పరిపాలనాధికారుల నిర్లక్ష్యం ఎవరికైనా ఇట్టే తెలిసిపోతుంది. షెడ్యూల్డ్ ప్రాంతాలలో ఆదివాసీల చేతిలో వున్న భూమి అధికారిక లెక్కల ప్రకారమే కేవలం 58.50 శాతం కాగా, మిగిలిన భూమంతా గిరిజనేతరుల చేతిలోనే వుంది. ఒక ప్రక్క ఎల్.టి.ఆర్. 1 ఆఫ్ 70 చట్టం షెడ్యూల్డ్ ప్రాంతాలలో ఆదివాసేతరులకు భూమి బదిలీ కావడాన్ని పూర్తిగా నిషేదిస్తుండగా, మరోప్రక్క గిరిజనుల భూములను



**కోడలు గృహప్రవేశం, అత్త గంగా ప్రవేశం**

గిరిజనేతరులు యదేచ్ఛగా ఆక్రమించగలుగుతున్నారు.

కె.ఆర్.పురం, ఐ.టి.డి.ఎ. వారి నివేదిక ప్రకారం, ఆగష్టు 2014 నాటికి మొత్తం భూమి తగాదాలలో ఆదివాసీలు కేవలం 2,584 కేసుల్లో (22 శాతం) మాత్రమే విజయం సాధించి, 11820 ఎకరాల భూమిని మాత్రమే తిరిగి పొందగలిగారు. అదే గిరిజనేతరుల విషయం తీసుకొంటే వీరు 8,923 కేసుల్లో (78 శాతం) తమకు అనుకూలంగా కోర్టు ఉత్తర్వులను పొందగలిగారు. తద్వారా 30774 ఎకరాల విస్తీర్ణం గల భూమిని ఇప్పటికీ వీరు తమ గుప్పెట్లోనే వుంచుకోగలిగారు. కాబట్టి ఇకనైనా సమయం వృధా చేయకుండా తక్షణం అధికార యంత్రాంగం స్పందించి, ఆదివాసీ భూమి రక్షణ చట్టాలను అమలుచేయడం ఎంతైనా అవసరం. తద్వారా పశ్చిమ గోదావరి జిల్లా షెడ్యూల్డ్ ప్రాంత ఆదివాసీల్లో పెరుగుతున్న అశాంతికి వెంటనే స్వస్తి పలకాలి.



**– డా. పల్లా త్రినాధరావు,** అడ్వకేట్

(స్వేచ్ఛానువాదం ఎల్. మల్లిక్)

## నల్ల కలువ

మండుటెండలో
నల్ల కలువ పదేపదే
నన్ను ఆకర్షిస్తున్నది
పదేళ్ళ పేదపిల్ల
పనిచేస్తూ ఉన్నది
పని అంటే పని
చెప్పులు కుట్టే పని
బూట్లు పాలిష్ చేసే పని
పని ధ్యాసే ఆ ఆకర్షణ
'నా చెప్పులకు పాలిష్ చేస్తావా...?'
దగ్గరకు వెళ్ళి అడగా
'మీ చెప్పులు కొత్తవి కదా...?'
నిర్మలంగా పైకెత్తిన కళ్ళ నుండి
వచ్చింది బదులు
బడికెళ్తున్నావా...? మళ్ళీ ప్రశ్న
పనిచేస్తూనే తలూపిన సమాధానం
రూ. 50 లు ఇస్తూ... "ఏమైనా కొనుక్కో..."
మధ్య తరగతి దౌర్బల్యపు జాలి
"అడుక్కోవద్దు – కష్టపడి బ్రతుకు"
అని మా అమ్మ చెప్పింది
ఈ సారి ఆ జవాబు చూపులు
సూటిగా తీక్షణంగా
గుచ్చుకున్నాయి
ఆ వెనుక కన్పించింది నాకు
ధృడమైన శ్రామిక వర్గ నైతిక బలం
అదే నన్ను ముందుకు తోస్తున్నది
ఆగినప్పుడల్లా...

**కె. శాంతారావు**

("ఎద్దు" కవితా సంపుటి నుండి)





## మనం తింటున్నది ఆహారమేనా?

15-4-2016 తేదీన అనకాపల్లిలోని శారదానగరులో "మనం తింటున్నది ఆహారమేనా?" అనే శీర్షికతో ఒక సదస్సు నిర్వహించబడింది. నేడు వ్యవసాయంలో ఎరువులు, పురుగు మందుల రూపంలో ఉపయోగిస్తున్న అత్యంత ప్రమాదకరమైన, విషపూరితమైన రసాయనాల వల్ల ఇటు రైతులు, కల్తీ ఆహారంతో అటు ప్రజలు ఎదుర్కొంటున్న పలు ఇక్కట్లపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ (ఎ.పి.వి.వి.యు.) మరియు 'సహజ ఆహార ప్రొడ్యూసర్స్ కంపెనీ' సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహించాయి. భారత ప్రభుత్వ ఇందన వనరుల శాఖ మాజీ కార్యదర్శి శ్రీ ఇ.ఎ. శర్మగారు, 'తొలకరి' మాసపత్రిక సంపాదకులు శ్రీ కన్నెగంటి రవి మరియు సుస్థిర వ్యవసాయ కేంద్రం (సెంటర్ ఫర్ సస్టైనబుల్ అగ్రికల్చర్ సంస్థ - సి.ఎస్.ఎ.) వ్యవస్థాపకులు, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త డా. జి.వి. రామాంజనేయులు గార్లు ఈ సదస్సుకు ముఖ్య వక్తలుగా విచ్చేశారు. అలాగే, స్థానిక కొత్తూరు గ్రామ పంచాయతీ ప్రథమ పౌరురాలు (సర్పంచ్) శ్రీమతి మేడిశెట్టి రాధా నూకరాజు, ఎ.పి.వి.వి.యు. రాష్ట్ర కార్యదర్శి శ్రీ పి.ఎస్. అజయ్‌కుమార్, ప్రముఖ న్యాయవాదులు శ్రీ సి.శివయ్య మరియు శ్రీ అయ్యర్ గంగాధర్, అనకాపల్లి వర్తక సంఘం మాజీ కార్యదర్శి శ్రీ తమ్మన సుబ్బారావు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి శ్రీ మల్లారెడ్డి శంకర్ ప్రసాద్, సి.పి.ఐ. జిల్లా నాయకులు శ్రీ బాలకృష్ణ తదితరులు, స్థానిక ప్రజలు దాదాపుగా వంద మంది ఈ సదస్సులో పాల్గొన్నారు.

ముఖ్యవక్తలలో ఒకరైన
శ్రీ ఇ.ఎ. శర్మగారు,
వ్యవసాయంలో రసాయనాలు,
పురుగు మందుల విస్తృత వాడకం,
ఇతర కల్తీల వల్ల నేడు
దేశమంతటా వ్యాపిస్తున్న
విషాహారం, తద్వారా ప్రజలు
అనుభవిస్తున్న ఆరోగ్య సమస్యలు,
పర్యావరణపరమైన అనర్థాలు,
రైతు ఆత్మహత్యల గురించి
ప్రస్తావించారు.

ఈ సందర్భంగా ముఖ్యవక్తలలో ఒకరైన శ్రీ ఇ.ఎ. శర్మగారు, వ్యవసాయంలో రసాయనాలు, పురుగు మందుల విస్తృత వాడకం, ఇతర కల్తీల వల్ల నేడు దేశమంతటా వ్యాపిస్తున్న విషాహారం, తద్వారా ప్రజలు అనుభవిస్తున్న ఆరోగ్య సమస్యలు, పర్యావరణపరమైన అనర్థాలు, రైతు ఆత్మహత్యల గురించి ప్రస్తావించారు. వీటిని అరికట్టడంలో ప్రభుత్వాల వైఫల్యం, విధానపరమైన లోపాలు, వీటి చుట్టూ అల్లుకొనివున్న రాజకీయాలు, ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, కార్పొరేట్, మార్కెట్ శక్తులు ఇవన్నీ నేటి వ్యవసాయంపై చూపుతున్న ప్రభావం, ప్రస్తుత తరుణంలో సేంద్రీయ సాగుకు గల ప్రాముఖ్యత, ప్రజల్లోనూ రైతుల్లోనూ దీని పట్ల రావలసిన అవగాహన, చైతన్యం మొదలైన విషయాలన్నిటినీ ఈయన కూలంకషంగా చర్చించారు.

ఎండకు ఎండి, వానకు తడిసి, మూల నక్కి కూచుంది? (తాటాకు గొడుగు)

ప్రస్తుతం మార్కెట్టులో లభిస్తున్న దాదాపు అన్ని రకాల ఆహార పదార్థాలు కల్తీ పదార్థాలేనని, మనిషి ఆరోగ్యానికి ఇవన్నీ హానికరమైనవేనని అన్నారు. ప్రస్తుత వ్యవసాయ విధానాలు కూడా చాలా వరకు అస్థిరమైనవేనని ప్రభుత్వాలు కార్పొరేట్, పెట్టుబడిదారీ రంగాలకు కొమ్ముకాసే పద్ధతులనే ప్రోత్సహిస్తున్నాయని పేర్కొన్నారు. ఉదాహరణకు వరి పంటనే తీసుకొంటే, దీనికి ఇతర ఆహార పంటల కంటే ఎన్నో రెట్లు నీరు అధికంగా అవసరం. అయినా దీనినే ప్రభుత్వాలు అధికంగా ప్రోత్సహించడం వెనుక ఎన్నో రాజకీయ కోణాలు ఉన్నాయని, వీటిని ప్రజలు అర్థంచేసుకోవాలని అన్నారు. రసాయినిక ఎరువులను ఉపయోగిస్తున్న రైతులకు ఉదాహరణకు ఒక యూరియా బస్తా దగ్గర 400/- లేక 500/- రూపాయిలు రాయితీ కల్పిస్తున్న ప్రభుత్వం, ప్రజల, ప్రకృతి ఆరోగ్యం కాపాడుతున్న సేంద్రీయ రైతులకు మాత్రం ఎలాంటి రాయితీ కల్పించకపోవడం సరికాదని, పైగా చిన్న, సన్నకారు సేంద్రీయ రైతులంతా కలసి పరస్పర సహకార సంఘాలను ఏర్పాటు చేసుకొంటే, వాటికి వచ్చే ఆదాయంపై పన్ను విధించడం శోచనీయమని విమర్శించారు. ఇకనైనా ప్రభుత్వాలు సేంద్రీయ వ్యవసాయ అనుకూల విధానాలను రూపొందించాలని, అలాగే రైతులు, ప్రజలు సేంద్రీయ సాగు ప్రయోజనాలపై మరింత అవగాహనను పెంచుకొని దీనిని ప్రోత్సహించాలని కోరారు.

అనంతరం డా. జి.వి. రామాంజనేయులు మాట్లాడుతూ, దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి, ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలంటే శత శాతం సేంద్రీయ (ఆర్గానిక్) వ్యవసాయం తప్పనిసరి అన్నారు. చిన్న, సన్నకారు రైతులతో సహకార సంఘాలు ఏర్పాటుచేసి, ప్రభుత్వం వారికి రాయితీలు అందించడం ద్వారా సేంద్రీయ సాగును అభివృద్ధి చేయవచ్చునని చెప్పారు. అమెరికా వంటి దేశాల్లో సైతం నూరు శాతం సేంద్రీయ వ్యవసాయం ప్రధాన లక్ష్యంగా సాగుచేస్తున్నారని, మనదేశంలో సిక్కిం ఇప్పటికే తనను సేంద్రీయ వ్యవసాయ రాష్ట్రంగా ప్రకటించుకొందని చెప్పారు. ఇంతే కాకుండా వ్యవసాయం స్థానిక పరిస్థితులకు అనుగుణంగా చేపట్టాలి. ప్రస్తుతం దేశంలో నీటి నిల్వలు బాగా తగ్గిపోయాయి. నీటిమట్టం 300 నుండి 600 అడుగులకు పడిపోయింది. రైతులెవ్వరికీ తాము పెట్టిన పెట్టుబడికి తగిన గిట్టుబాటు ధర లభించే పరిస్థితి లేదు. సేంద్రీయ సాగుకు ప్రభుత్వాలు ఎటువంటి రాయితీలు, ప్రోత్సాహకాలు కల్పించని ప్రస్తుత పరిస్థితులలో ఒకవేళ ఎవరైనా సేంద్రీయ ఉత్పత్తులను పండించినా, వాటి ధరలు సహజంగానే కాస్త ఎక్కువగా ఉంటాయి అని పేర్కొన్నారు.

నేడు వ్యవసాయ రంగం మొత్తం మధ్యవర్తులకు, దళారీలకు అనుకూలంగా వుంది. నేడు వినియోగదారులు చెల్లించే మొత్తం ధరలో కేవలం 20 నుండి 22 శాతం మాత్రమే రైతుకు చేరుతుందని, తమ సంస్థ ద్వారా రైతు సహకార సంఘాలను ఏర్పాటు చేసి, మొత్తం ధరలో కనీసం 50%కి తగ్గకుండా రైతుకు చేరేలా ప్రయత్నిస్తున్నామని రామాంజనేయులు గారు చెప్పారు. తొలి విడతగా ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, కడప, కర్నూలు, అనంతపురం ఆరు జిల్లాల్లో కలిపి 14, తెలంగాణలో ఏడు, మహారాష్ట్రలో ఒకటి చొప్పున సహకార సంఘాలను ఏర్పాటుచేసి, వాటన్నిటిని ఒక సమాఖ్యగా తాము రూపొందించామని, వీటిద్వారా గత ఐదేళ్లుగా సేంద్రీయ సాగును ప్రోత్సహిస్తున్నామని, ఇప్పటి వరకు మొత్తం ఐదువేల మంది రైతులను దీనిలో భాగస్వాములను చేయ గలిగామని ఆయన అన్నారు. ఈ సంఘాల ద్వారా ఉత్పత్తి చేసిన ఆహార పంటలను సంస్థ సొంతంగా విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసి 'సహజ



**రసాయినిక ఎరువులను ఉపయోగిస్తున్న రైతులకు ఉదాహరణకు ఒక యూరియా బస్తా దగ్గర 400/- లేక 500/- రూపాయిలు రాయితీ కల్పిస్తున్న ప్రభుత్వం, ప్రజల, ప్రకృతి ఆరోగ్యం కాపాడుతున్న సేంద్రీయ రైతులకు మాత్రం ఎలాంటి రాయితీ కల్పించకపోవడం సరికాదని, పైగా చిన్న, సన్నకారు సేంద్రీయ రైతులంతా కలసి పరస్పర సహకార సంఘాలను ఏర్పాటు చేసుకొంటే, వాటికి వచ్చే ఆదాయంపై పన్ను విధించడం శోచనీయమని విమర్శించారు.**

**నేడు వ్యవసాయ రంగం మొత్తం మధ్యవర్తులకు, దళారీలకు అనుకూలంగా వుంది. నేడు వినియోగదారులు చెల్లించే మొత్తం ధరలో కేవలం 20 నుండి 22 శాతం మాత్రమే రైతుకు చేరుతుందని, తమ సంస్థ ద్వారా రైతు సహకార సంఘాలను ఏర్పాటు చేసి, మొత్తం ధరలో కనీసం 50%కి తగ్గకుండా రైతుకు చేరేలా ప్రయత్నిస్తున్నామని రామాంజనేయులు గారు చెప్పారు.**

ఆహారం' పేరుతో నేరుగా ప్రజలకు విక్రయిస్తుందని తెలియజేశారు. తద్వారా రైతుకు చెల్లించే ధర, వినియోగదారుడు చెల్లించే ధరల మధ్య బయటి మార్కెట్టులో ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు, రైతు, వినియోగదారుడు ఇరువురిలో ఎవరు నష్టపోకుండా చూసేందుకు, ఆరోగ్యకరమైన పౌష్టికాహారాన్ని ప్రజలకు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు.

దేశంలోని ప్రజలు, ప్రభుత్వాలు సేంద్రీయ వ్యవసాయ ఆవశ్యకతను, ప్రాధాన్యతను క్రమేపీ గుర్తిస్తున్నాయని, మన ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలు కూడా సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యతను పెంచుతున్నాయని, గత పదేళ్ళలో ఇక్కడ ప్రమాదకరమైన రసాయనిక ఎరువుల వినియోగం 1900 మెట్రిక్ టన్నుల నుంచి 1050 మెట్రిక్ టన్నులకు తగ్గిందని, ముందుముందు మరింత తగ్గుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. అయితే ప్రభుత్వాల నుండి రైతులకు తగిన ప్రోత్సాహం లభించడం లేదని విమర్శించారు. నిజానికి ప్రభుత్వాలకు ప్రజల ఆరోగ్యంకంటే ప్రధానమైంది మరేది ఉండకూడదని, కాబట్టి ప్రభుత్వాలు ఈ అంశాలన్నిటిపైనా తగిన దృష్టి సారిస్తే, సేంద్రీయ సాగు మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. అలాగే జీఎం పుడ్స్, బీటీ కాటన్, బీటీ వంకాయలు వంటి పలు రకాల నష్టదాయక ఉత్పత్తులను చాలా వరకూ అడ్డుకోగలిగామని అన్నారు.

సిక్కిం లాంటి రాష్ట్రాలను ఆదర్శంగా తీసుకొని, భారత దేశంతో పాటు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు కూడా సేంద్రియమైన సుస్థిర వ్యవసాయ విధానాన్ని ప్రకటిస్తే, ఇటు రైతులు, అటు వినియోగదారులు ఇరువురి ఆరోగ్యాలు బాగుంటాయని సలహా ఇచ్చారు. రసాయనిక ఎరువులు, పురుగు మందులతో పండించిన పంటల వల్లే ప్రస్తుతం కేన్సర్, మధుమేహం, రక్తపోటు, ఇతర అంటువ్యాదులు అనేకం ఎక్కువ అవుతున్నాయని వైద్య పరీక్షల్లో సహితం స్పష్టమైందని అన్నారు.

సేంద్రీయ సాగు అభివృద్ధికి కృషి చేస్తున్న "తొలకరి" మాస పత్రిక సంపాదకులు శ్రీ కన్నెగంటి రవి, దేశంలోని ప్రస్తుత దళారీ వ్యవస్థ మూలంగా సేంద్రీయ వ్యవసాయదారులందరూ తమ ఉత్పత్తులను ఉత్పత్తి ఖర్చులతో పోలిస్తే చాలా తక్కువ ధరకు అమ్ముకోవలసి వస్తుందని, ఈ దోపిడిని ప్రభుత్వాలు పెద్దగా పట్టించుకోవడం లేదని, నివారణా ప్రయత్నాలేమీ చేయడం లేదని అన్నారు. అయితే దీని పరిష్కారానికి తమ వంతు కృషిగా తమ సంస్థ రైతు సహకార సంఘాలను, అటువంటి కొన్ని సంఘాలను కలిపి సమాఖ్యలను రూపొందించడం, తద్వారా వివిధ నగరాల్లో 'సహజ ఆహార' దుకాణాలను తెరచి, రైతులు తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అమ్ముకొనే అవకాశం కల్పిస్తుందని అన్నారు. ఫలితంగా మార్కెట్టు లేక ప్రభుత్వ మద్దతు ధరతో పోలిస్తే, 15-20 శాతం అదనంగా వీరికి ఆదాయం లభించేలా (అంటే వస్తువు ధరలో దాదాపు 45% రైతుకు చేరేలా) తాము కృషి చేస్తున్నామని, దీని ద్వారా ఇటు రైతుకు గిట్టుబాటు ధరను, అటు వినియోగదారునికి రసాయనిక విష పదార్థాలు లేని ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించ గలుగుతున్నామని రవి చెప్పారు.

ప్రస్తుతం మార్కెట్టులోని ఆహారం, పండ్లు, ఆకుకూరలు, పప్పులతో సహా అన్ని రకాల కల్తీ సరుకుల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు, పర్యావరణపరంగా సంభవిస్తున్న అనర్థాలు, అలాగే సేంద్రీయ వ్యవసాయం, ఆహార ఉత్పత్తుల ఆవశ్యకత మొదలైన అనేక విషయాలపై సదస్సుకు విచ్చేసిన వక్తలు చాలా మంది చర్చించారు.



**దేశంలోని ప్రజలు, ప్రభుత్వాలు సేంద్రీయ వ్యవసాయ ఆవశ్యకతను, ప్రాధాన్యతను క్రమేపీ గుర్తిస్తున్నాయని, మన ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలు కూడా సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యతను పెంచుతున్నాయని, గత పదేళ్ళలో ఇక్కడ ప్రమాదకరమైన రసాయనిక ఎరువుల వినియోగం 1900 మెట్రిక్ టన్నుల నుంచి 1050 మెట్రిక్ టన్నులకు తగ్గిందని చెప్పారు.**

**వివిధ నగరాల్లో 'సహజ ఆహార' దుకాణాలను తెరచి, రైతులు తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అమ్ముకొనే అవకాశం కల్పిస్తుందని అన్నారు. ఫలితంగా మార్కెట్టు లేక ప్రభుత్వ మద్దతు ధరతో పోలిస్తే, 15-20 శాతం అదనంగా వీరికి ఆదాయం లభించేలా (అంటే వస్తువు ధరలో దాదాపు 45% రైతుకు చేరేలా) తాము కృషి చేస్తున్నామని, దీని ద్వారా ఇటు రైతుకు గిట్టుబాటు ధరను, అటు వినియోగదారునికి రసాయనిక విష పదార్థాలు లేని ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించ గలుగుతున్నామని రవి చెప్పారు.**

**గొర్రెను తినేవాడు పోతే, బర్రెను తినేవాడు వచ్చినట్లు**

**సహజ ఆహార దుకాణం ప్రారంభం :**

ఇదే రోజు సమావేశ అనంతరం ముఖ్య అతిథి శ్రీ ఇ.ఎ. శర్మ గారి చేతుల మీదుగా సహజ ఆహార విక్రయశాల (పచారి దుకాణం) అనకాపల్లి పట్టణంలోని శారదానగర్ కాలనీలో ప్రారంభించబడింది. ఈ దుకాణం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ (ఎపివివియు) ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా ఎపివివియు రాష్ట్ర కార్యదర్శి పి.ఎస్. అజయ్ కుమార్ మాట్లాడుతూ, 'సహజ ఆహార ప్రొడ్యూసర్స్ కంపెనీ' చే సరఫరా చేయబడుతున్న వివిధ రకాల సేంద్రీయ వ్యవసాయ మరియు అటవీ ఉత్పత్తులు – పప్పు దినుసులు, నూనెలు, చిరుధాన్యాలు, ముడి బియ్యం, సబ్బులు, తేనెతో సహా దాదాపుగా 50 రకాల ఉత్పత్తులతో తొలి ప్రయత్నంగా ఈ స్టాలును ప్రారంభించామని, భవిష్యత్తులో మరిన్ని ఉత్పత్తులను పెంచడమే కాకుండా, స్థానిక ఆదివాసీ రైతులతో సహకార సంఘాలను ఏర్పాటుచేసి, వారి ద్వారా కూడా సేంద్రీయ సాగును అభివృద్ధి చేసి వారికి సరైన గిట్టుబాటు ధర లభించేలా చేస్తామని, సేంద్రీయ ఉత్పత్తులకు స్థానికంగా మంచి ప్రచారం, మార్కెట్టును కల్పించడమే కాకుండా ప్రజలకు ఆరోగ్యకరమైన పౌష్టికాహారం అందించే ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు.



– ఎల్. మల్లిక్

ఇదే రోజు సమావేశ అనంతరం ముఖ్య అతిథి శ్రీ ఇ.ఎ. శర్మ గారి చేతుల మీదుగా సహజ ఆహార విక్రయశాల (పచారి దుకాణం) అనకాపల్లి పట్టణంలోని శారదానగర్ కాలనీలో ప్రారంభించబడింది. ఈ దుకాణం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది.

---

(31వ పేజీ తరువాయి భాగం...)

రంగు పసుపు రంగుకి మారుతుంది. అనాస పంట అంతరపంటగా వేసుకోవడం వలన భూమి కోతకు గురికాకుండా నివారించబడుతుంది. అనాసపండును కోసిన తరువాత కిరీటంతో యథాతథంగా 12 నుండి 15 రోజులు నిల్వ ఉంచవచ్చు. దిగుబడి అయితే మొదటి పంట నుండి ఎకరానికి 25 నుండి 35 టన్నుల దిగుబడి వస్తుంది. కార్మి తోటలో 10 నుండి 12 టన్నుల దిగుబడి వస్తుందన్నారు. ఇది ఒకసారి వేస్తే 10 సంవత్సరముల వరకు ఆదాయం వస్తుంది. ఇది దుంపజాతికి చెందినది కాబట్టి ఒకవేళ అగ్ని ప్రమాదం జరిగిన ప్రాథమికంగా కొంత నష్టం వాటిల్లినా ఒక సంవత్సరం తరువాత మళ్ళీ యధావిధిగా మొక్క మొలకెత్తుతుంది. ఫైనాపిల్ తోటలలోకి పశువులు రాకుండా ముళ్ళ కంచెలు ఏర్పాటు చేసుకోవాలి. పండ్ల సేకరణ టైములో తోటలోకి వెళ్ళేటప్పుడు నేల జంతువుల ప్రమాదం ఉంటుంది. కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ తోటలలో ఎస్.సి.టి., సి.సి.టి.లు తీయించడం వలన నీరు ఇంకుతుంది. ఆ గోతులలో పడిన, చేరిన చెత్త ఎరువుగా తయారవుతుంది. దీనిని అదే తోటలకు ఉపయోగించుకోవచ్చును. ఎస్.సి.టి., సి.సి.టి. వలన అగ్ని ప్రమాదం నుండి తోటలను కాపాడుకోవచ్చును. ఫైనాపిల్ ద్వారా జామ్, జ్యూస్ మొదలైన త్రాగే, తినే వస్తువులను తయారుచేయవచ్చును.

ఇది ఒకసారి వేస్తే 10 సంవత్సరముల వరకు ఆదాయం వస్తుంది. ఇది దుంపజాతికి చెందినది కాబట్టి ఒకవేళ అగ్ని ప్రమాదం జరిగిన ప్రాథమికంగా కొంత నష్టం వాటిల్లినా ఒక సంవత్సరం తరువాత మళ్ళీ యధావిధిగా మొక్క మొలకెత్తుతుంది.

ఆర్ట్స్ సంస్థ నాబార్డు సహకారముతో ఫైనాపిల్ ఉత్పత్తిదారులకు ఒక కంపెనీ ఏర్పాటు చేయడం జరిగింది. ఇక్కడ ఈ పంట పండించే రైతులు అందరు కలసి ఒక కంపెనీగా ఏర్పాటు చేసి, వీరు తమ పంటను మార్కెట్‌లో అధిక ధరలకు అమ్ముకొనగలిగే విధంగా కృషి చేస్తుంది. ఈ కార్యక్రమముపై సంస్థ రైతులకు అవగాహన సదస్సులు పెట్టి వారిని చైతన్యపరుస్తుంది.



– బెండి శంకరరావు
ఆర్ట్స్ సంస్థ, శ్రీకాకుళం






# తెలుగు పత్రికా విలేకరులుగా ఆదివాసీ యువతకు శిక్షణ

లయ స్వచ్ఛంధ సేవా సంస్థలోని యువత మరియు మహిళా సాధికారత విభాగం (పరిచయ్) ఆసక్తి గల కొంతమంది ఆదివాసీ యువతీ యువకులను ఎంపిక చేసి తెలుగు భాషలో 'రచనా నైపుణ్యాల అభివృద్ధి' (డెవలప్‌మెంట్ ఆఫ్ రిపోర్టింగ్ స్కిల్స్) అనే అంశంపై 2016, ఏప్రిల్ 11-13 తేదీల మధ్య మూడు రోజులపాటు ఒక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి తూర్పు గోదావరి, విశాఖపట్నం, విజయనగరం మరియు శ్రీకాకళం నాలుగు జిల్లాల నుండి మొత్తం 30 మంది ఆదివాసీ యువత (6 స్త్రీలు+ 24 పురుషులు) హాజరైనారు. ఈ కార్యక్రమానికి రచనా వ్యాసంగంలో మంచి అనుభవం కలిగిన, ప్రస్తుతం 'యూనిసెఫ్' సాంస్కృతిక కార్యక్రమాలలో రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరిస్తున్న శ్రీ కె. శాంతారావు మరియు 'మన్నెంలో' పత్రిక సంపాదక వర్గ సభ్యులు శ్రీ ఎల్. మల్లిక్ నిర్వాహకులుగా వ్యవహరించారు. పరిచయ్ ఫీల్డ్ కో-ఆర్డినేటర్స్ టి. కాంతారావు, ఎ. పద్మావతి, ఎన్. శ్రీనివాస్ మరియు ఇ. గౌరీశంకర్ పాల్గొన్నారు.

**శిక్షణావశ్యకత :** నేటి ప్రపంచీకరణ నేపథ్యంలో ఎన్నో క్రొత్త క్రొత్త వృత్తులు, జీవనోపాధి అవకాశాలు సమాజంలో మన ముందుకొస్తున్నాయి. అదే సమయంలో సంప్రదాయ వృత్తులు (వ్యవసాయం మొ.వి) ఇక అట్టే కాలంపాటు యువతకు ఉపాధిని కల్పించగలిగే స్థితిలోనూ లేవు. పైగా కొంతవరకు చదువుకొన్న (సెమీ ఎడ్యుకేటెడ్) ప్రస్తుత తరం యువత అభిరుచులకు ఇవి అనుగుణంగానూ లేవు. ఇలా ప్రస్తుతం మన ముందుకొస్తున్న క్రొత్త రకం వృత్తులలో మీడియా రంగం కూడా ఒకటి. ఆదివాసీ సమాజాలతో సహా అన్ని చోట్ల నేడిది బాగా విస్తరిస్తుంది. ఆదివాసీ యువతకు ఉపాధిని కల్పించగలిగే సరిక్రొత్త రంగాలుగా ప్రింట్ (పత్రిక) మరియు ఎలక్ట్రానిక్ (టి.వి.) రంగాలు రెండూ వృద్ధి చెందుతున్నాయి. కాబట్టి ఆదివాసీలకు ఇదొక మంచి ఉపాధి కల్పనా మార్గంగా మారే అవకాశం వుంది. అయితే గతంలో వీరికి ఏ మాత్రం పరిచయంలేని ఈ రకమైన వృత్తి నైపుణ్యాలను ఆదివాసీ యువతలో పెంచగలిగే సంస్థాగత ఏర్పాట్లు కానీ, శిక్షణావకాశాలు కానీ ఇక్కడ అందుబాటులో లేవు. పైగా ఆ సమాచారం వీరికి తెలియడం కూడా చాలా కష్టం. ఈ లోటును పూరించడం ఇక్కడి తక్షణావసరం.

సామాజిక మార్పుకు బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమాలకు సమాచారం


ఇలా ప్రస్తుతం
మన ముందుకొస్తున్న
క్రొత్త రకం వృత్తులలో
మీడియా రంగం కూడా ఒకటి.
ఆదివాసీ సమాజాలతో సహా
అన్ని చోట్ల నేడిది బాగా
విస్తరిస్తుంది. ఆదివాసీ
యువతకు ఉపాధిని
కల్పించగలిగే సరిక్రొత్త
రంగాలుగా ప్రింట్ (పత్రిక)
మరియు ఎలక్ట్రానిక్ (టి.వి.)
రంగాలు రెండూ వృద్ధి
చెందుతున్నాయి. కాబట్టి
ఆదివాసీలకు ఇదొక మంచి
ఉపాధి కల్పనా మార్గంగా
మారే అవకాశం వుంది


ఒక ముండ ఎన్ని కోకలైనా విప్పుతుంది? (ఉల్లి గడ్డ)

ఎంతో కీలకమన్నది జగమెరిగిన సత్యం. భారతదేశంలో ఎన్నో చారిత్రక పరిణామాల తరువాత నేటికి సమాచార హక్కు ప్రజలకు ఒక చట్టబద్ధ హక్కుగా వచ్చింది. దీన్ని ప్రజలందరికీ అందుబాటులోకి తేగలిగిన ఒక ముఖ్య మార్గం పత్రికారంగం. అలాగే సమాజ పురోగతికి, దీని అభివృద్ధి ఒక సోపానం. అటువంటి ఈ రంగాన చురుకైన, నిజాయితీ కలిగిన యువత రాణించడం ఎంతైనా అవసరం. ఈ దృష్ట్యా కూడా ప్రస్తుత శిక్షణకు ఎంతో ప్రాముఖ్యత కలదని చెప్పవచ్చు.



**శిక్షణ ఉద్దేశ్యాలు:**

- ఆదివాసీ యువతకు వ్రాత పూర్వక నైపుణ్యాలు, భావప్రసార సామర్థ్యాలను పెంపొందించడం.
- ప్రస్తుత సమాజంలో సమాచార పాత్రను వీరు సరిగా అర్థం చేసుకోవడం
- సమాచార (ఇన్ఫర్మేషన్) నిర్వహణలో సమస్యలను అర్థం చేసుకోవడం
- సమాచారాన్ని సేకరించడంలో మెలకువలు, నైపుణ్యాలను మెరుగు పరచుకోవడం
- సమాచారాన్ని ప్రజలకు తెలియజెప్పగలిగే (ప్రెసెంటేషన్) సామర్థ్యాలను సభ్యుల్లో పెంచడం

**శిక్షణ లక్ష్యాలు:**

- పదవ తరగతి, ఆపైన చదువుకొని, జర్నలిజంలో ఆసక్తిగల, నిరుద్యోగ ఆదివాసీ యువతకు మీడియా రంగాన ఉపాధి అవకాశాలు పెంపొందించడం.
- ఆదివాసీ ప్రాంతాలలోని సమస్యలను వెలుగులోనికి తేవడానికి మీడియా రంగం ఒక మంచి వేదిక. అయితే ఈ సమస్యలను లోపలివారు చూసే దృష్టితో, బయటివారు చూడలేరు, కాబట్టి వారు వీటిని సరిగా ఫోకస్ చేయలేరు. ఆదివాసీ సమాజానికి సంబందించిన సమస్యలు వెలుగు చూసి, అవి పరిష్కరించబడుటకు, సొంత కమ్యూనిటీకి చెందిన యువత భాగస్వామ్యం జర్నలిజంలో బాగా పెరగాలి.
- శిక్షణ ద్వారా బయటికి వచ్చే ఆదివాసీ యువ రచయితలు 'మన్నెంలో' పత్రికకు అవసరమైన సమాచారాన్ని కూడా అందిస్తారు. తద్వారా కచ్చితమైన, సరైన క్షేత్ర స్థాయి సమాచారం పత్రికలో మరింతగా ప్రచురితం అవుతుంది.

నేడు పత్రికా రంగంలో ఆదివాసీలు కనీసం రిపోర్టర్ల (విలేకరుల) స్థాయిలో కూడా ఎక్కువ మంది లేరు. ఆదివాసీలు రిపోర్టర్లుగా ఎదగాలంటే, రచనాపరంగా వీరికి కొన్ని నైపుణ్యాలు అవసరం. ఈ నేపథ్యంలో, ఏదైనా ఒక సమాచారానికి సంబంధించి తెలుగులో కనీస స్థాయిలోనైనా ఒక నివేదికను తయారుచేయగలిగే నైపుణ్యాల ('రిపోర్టింగ్ స్కిల్స్') ను ఆదివాసీ యువతలో పెంపొందించడం కోసం ప్రస్తుత శిక్షణ ఉద్దేశించబడింది. దీని ద్వారా ఆదివాసీ యువతీ యువకులు జర్నలిజం రంగంలో ఉపాధిని పొందడమే కాకుండా, ఆదివాసీ ప్రాంత సమస్యలను సమాజం మొత్తం గుర్తించే విధంగా చేయడం ద్వారా వీటి పరిష్కారానికి సహాయపడతారని ఆశించడం జరుగుతుంది.

**శిక్షణాపద్ధతి :** ప్రపంచ ప్రఖ్యాత నాటకకర్త జార్జి బెర్నాడ్ షా చెప్పినట్లు "ఒక వ్యక్తికి ఏమైనా బోధిస్తే, అతడు ఎప్పటికీ నేర్చుకోలేడు." అంటే నేర్చుకోవడానికి బోధన కన్నా ఆచరణ (అనుభవం) ముఖ్యమని దీని అర్థం. అందుకే ఈ శిక్షణలో ఆచరణాత్మక పద్ధతులు (ప్రాక్టీస్) ద్వారా రిపోర్టింగ్ స్కిల్స్‌ను నేర్పించడమనేది ముఖ్యాంశంగా భావించి, వాడుక ప్రసంగ పద్ధతితోపాటు దృశ్య, రూపక పద్ధతులు, ఎక్సర్‌సైజెస్




**ఆదివాసీ యువతకు వ్రాత పూర్వక నైపుణ్యాలు, భావప్రసార సామర్థ్యాలను పెంపొందించడం. ప్రస్తుత సమాజంలో సమాచార పాత్రను వీరు సరిగా అర్థం చేసుకోవడం సమాచార (ఇన్ఫర్మేషన్) నిర్వహణలో సమస్యలను అర్థం చేసుకోవడం సమాచారాన్ని సేకరించడంలో మెలకువలు, నైపుణ్యాలను మెరుగు పరచుకోవడం సమాచారాన్ని ప్రజలకు తెలియజెప్పగలిగే (ప్రెసెంటేషన్) సామర్థ్యాలను సభ్యుల్లో పెంచడం**

లాంటివి ఎన్నో ఉపయోగించబడ్డాయి.

**ఒక రిపోర్టరుకు ఉండాల్సిన లక్షణాలు :** సభ్యుల పరస్పర పరిచయాల అనంతరం శిక్షణ ప్రారంభమైంది. ఈ శిక్షణలో భాగంగా ఒక్క రిపోర్టింగ్ మాత్రమే కాకుండా, గ్రామంలో ఏదైనా ఒక సమస్యపై ఎవరైనా ఒక ప్రభుత్వ అధికారికి లేక పత్రికకు ఉత్తరం/లేఖ వ్రాయడం, ఒక ధరఖాస్తును అర్ధవంతంగా, ఆకర్షణీయంగా తయారుచేయడం మొదలైన విషయాలను చర్చించడంతో పాటు వీటిని నేర్చుకోవడానికి ప్రతి ఒక్కరిలో ఉండాల్సిన కొన్ని లక్షణాల గురించి చర్చించడమైంది. అవి:

- ఈ నైపుణ్యాలను నేర్చుకోవాలనే ఒక బలమైన ఆకాంక్ష, చిత్తశుద్ధి.
- భాషపై పట్టు, సమాచారం పైన పూర్తి అవగాహన, భావ స్పష్టత
- భావప్రసార సామర్థ్యం (కమ్యూనికేషన్ స్కిల్స్)
- కష్టించి పని చేసే స్వభావం, ప్రజల పట్ల సుహృద్భావం, సేవా తత్పరత
- వీటితోపాటు విషయ పరిజ్ఞానం కొరకు నిరంతర పఠనాసక్తి వంటి లక్షణాలు అవసరం.

ఈ నైపుణ్యాలను నేర్చుకోవాలనే ఒక బలమైన ఆకాంక్ష, చిత్తశుద్ధి.
భాషపై పట్టు, సమాచారం పైన పూర్తి అవగాహన, భావ స్పష్టత
భావప్రసార సామర్థ్యం (కమ్యూనికేషన్ స్కిల్స్)
కష్టించి పని చేసే స్వభావం, ప్రజల పట్ల సుహృద్భావం, సేవా తత్పరత
వీటితోపాటు విషయ పరిజ్ఞానం కొరకు నిరంతర పఠనాసక్తి వంటి లక్షణాలు అవసరం.

ఈ లక్షణాల కొరకు ఎవరికి వారే సొంతగా ప్రయత్నించాల్సి వుంటుంది. మిగిలిన సాంకేతిక అంశాలను మాత్రం శిక్షణ ద్వారా నేర్చుకోవచ్చు. ఏదైనా ఒక విషయం గురించి ప్రజలు అనుకొనే దానికి, వాస్తవానికి మధ్య కొన్నిసార్లు చాలా తేడా వుండవచ్చు. కాబట్టి ఏదైనా ఒక విషయాన్ని రిపోర్టర్ అనేవాడు పైపైన చూడడం కాకుండా, దాన్ని అధ్యయనం చేయడం చాలా అవసరం. కాబట్టి ఈ సందర్భంగా సమాచార సేకరణలో పాటించాల్సిన మెలకువలను ప్రాక్టికల్‌గా వివరించడం జరిగింది. అవి:

ఉద్దేశ్యాల్లో స్పష్టత, ముందస్తు ప్రణాళిక, ప్రజలతో అనుబంధం, సాన్నిహిత్యం (స్నేహశీలత), ఎందుకు సేకరిస్తున్నామో ప్రజలకు చెప్పడం : రెస్పాండెంట్స్ అంగీకారం తీసుకోవడం, నమ్మకం: చుట్టుప్రక్కల పరిసరాలపై, పరిస్థితులపై అవగాహన ఉండడం: జ్ఞానేంద్రియాలన్నిటిని ఉపయోగించడం: బాడీ లాంగ్వేజ్ అర్థం చేసుకోవడం: సమాచారాన్ని క్రాస్ చెక్ (బేరీజు) చేసుకోవడం: అసందర్భ ప్రశ్నలు, పునరుక్తి లేకుండా చూడడం: అవసరమైన అనుబంధ ప్రశ్నలు, ప్రోత్సాహకరమైన ప్రశ్నలు అడగడం: ప్రశ్నల్లో స్పష్టత: ప్రత్యక్ష, పరోక్ష ప్రశ్నలు : క్రమపద్ధతి, ప్రణాళిక: సందర్భోచిత స్పందన: విసిగించక పోవడం: యాస, భాషల విషయంలో జాగ్రత్తలు: రెస్పాండెంట్స్ అంగీకారం & నమ్మకం పొందడం : నిరక్షరాస్యుల నుండి సమాచార సేకరణవిషయంలో జాగ్రత్తలు (రికార్డింగు) వహించడం: అవసరమైనప్పుడు సానుకూలత / సానుభూతి చూపడం:అనవసర విషయాలు చర్చించకపోవడం: సమయ పాలన: సమాచారం ఇచ్చినందుకు కృతజ్ఞతలు / అభినందనలు తెలపడం మొ॥వి.



**వర్కింగ్ గ్రూపులలో సభ్యర్థుల ప్రాక్టీస్ :** నేర్చుకోవడంలో సమూహ ప్రయత్నం ఎక్కువ ప్రయోజనకరం కాబట్టి, ఈ మూడు రోజుల శిక్షణ కొరకు మొత్తం సభ్యులను నాలుగు వర్కింగ్ గ్రూపులుగా విభజించడమైంది. ఒక్కొక్క గ్రూపు ఒక్కొక్క పేరును, ఒక్కొక్క గుర్తు (సింబల్) ను ఏర్పరచుకొంది. (విక్టరీ, నేస్తం, అంబేద్కర్ మరియు ఉదయించే సూర్యుడు). శిక్షణకు హాజరైన సభ్యులలో ఎక్కువ మంది ఇంటర్, ఆపైన చదివినవారే. ఏదైనా ఒక అంశాన్ని ఇతరులకు వ్రాతపూర్వకంగా



**తాబోతే మజ్జిగ లేదంటే పెరుగుకు చీటి వ్రాశాడట**

తెలియజెప్పగలగడంలో ఈ సభ్యులకున్న శక్తిసామర్థ్యాలను అంచనా వేయడానికి వారికి ఒక అసైన్మెంట్ ఇవ్వబడింది. తమ వర్కింగ్ గ్రూపులో ఇద్దరిద్దరు కలిసి ఒక జట్టుగా ఏర్పడి, ఒకరి గురినిచి మరొకరు అడిగి తెలుసుకొని, ఆ సమాచారాన్ని ఒకటి లేక రెండు పేజీలలో వ్రాయాలి. ఒక్కొక్క సభ్యుడు వ్రాసిన ఆ వ్యాసాన్ని శిక్షణా తరగతిలో మిగిలిన వారికి చదివి వినిపించమని కోరుతూ, అదే సమయంలో వారు వ్రాసిన ఆ వ్యాసాన్ని స్కాన్ చేసి, ఎల్.సి.డి. ప్రొజెక్టరుపై చూపుతూ, దానిపై సభ్యుల అభిప్రాయాలతోపాటు, వ్యాసంలోని తప్పొప్పులను నిర్వాహకులు ట్రైనీస్‌కు వివరించడం (ఫీడ్ బ్యాక్) ద్వారా వారి రచనా నైపుణ్యాలపై అవగాహనను పెంచడమైంది.



**గ్రూపు వర్క్ :** సభ్యులందరూ తమ భాగస్వామి గురించి వ్రాసిన వ్యాసాలపై నిర్వాహకులు తమ ఫీడ్ బ్యాక్ ఇవ్వడంతోపాటు రిపోర్టింగుకు సంబంధించి కొన్ని మెలకువలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు. రిపోర్టింగ్ ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని, ఒక విషయ సేకరణ చేసి, దాన్ని విశ్లేషించి, ప్రజలకు తెలియజెప్పడానికి వ్రాసే ఒక వ్యాసం లేక నివేదికలో పాటించవలసిన జాగ్రత్తలను ట్రైనర్స్ సోదాహరణంగా సభ్యులకు వివరించారు. ఉదాహరణకు:–

ఒక వ్యాసానికి రిపోర్టుకు ఒక ప్రారంభం మరియు ముగింపు; సమాచారంలో స్పష్టత, క్రమ పద్ధతి, సరళత, ఖచ్చితత్వం, సూటిగా చెప్పడం; అసందర్భ విషయాల తొలగింపు; పాఠకునిపై అవగాహనతో చెప్పే విధానంలో మార్పులు చెయ్యడం; సమాచారాన్ని పేరాలుగా విడగొట్టడం; శీర్షికలు, ఉపశీర్షికలు పెట్టడం; అవసరాన్ని బట్టి బొమ్మలు ఉపయోగించడం; సమయం, సందర్భం దృష్టిలో పెట్టుకోవడం; సాంకేతిక విషయాలు, సంకేత పదాల (ఎబ్రివేషన్స్) వాడకంలో, అలాగే విమర్శ, పొగడ్తల విషయంలో జాగ్రత్తలు, అక్షర దోషాలు లేకపోవడం, అవసరాన్ని బట్టి పునరుక్తిని పాటించడం, అవసరమైన వివరణలు (నోట్స్) ఇవ్వడం మొ॥వి.

**ఒక వ్యాసానికి రిపోర్టుకు ఒక ప్రారంభం మరియు ముగింపు; సమాచారంలో స్పష్టత, క్రమ పద్ధతి, సరళత, ఖచ్చితత్వం, సూటిగా చెప్పడం; అసందర్భ విషయాల తొలగింపు; పాఠకునిపై అవగాహనతో చెప్పే విధానంలో మార్పులు చెయ్యడం; సమాచారాన్ని పేరాలుగా విడగొట్టడం; శీర్షికలు, ఉపశీర్షికలు పెట్టడం; అవసరాన్ని బట్టి బొమ్మలు ఉపయోగించడం; సమయం, సందర్భం దృష్టిలో పెట్టుకోవడం;**

**సభ్యుల నివేదికలు / వ్యాసాలు :** ఒక సమాచారాన్ని ఏ విధంగా సమర్పించాలో (ప్రెజెంటేషన్ చేయాలో), ఏయే మెలకువలను పాటించాలో శిక్షణను ఇచ్చిన తరువాత ఒక్కొక్క గ్రూపుకు ఒక్కొక్క అంశం ఇచ్చి, దానిపై ఏ గ్రూపుకాగ్రూపును ఒక నివేదికను తయారు చేయమని కోరడమైంది. ఆ అంశాలు: బాక్సైట్ గనుల త్రవ్వకం: ఆదివాసీ వ్యవసాయం: ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలు, ఆదివాసీ సమాజం మరియు యువత. నాలుగు గ్రూపులు ఆ రాత్రి కూర్చొని నివేదికలను తయారుచేసి, ఉదయం శిక్షణా తరగతిలో ప్రజెంట్ చేశాయి. చాలా వరకు శిక్షణలో చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టుకొనే వీటిని తయారు చేశాయి. వీటిపై నిర్వాహకులు అవసరమైన సూచనలు, సలహాలను మరిన్ని అందించారు.

**భావప్రసార సామర్థ్యాలు (కమ్యూనికేషన్ స్కిల్స్):** సమాచారాన్ని పరస్పరం పంచుకోవడం, ఆదేశాలు పంపించడం, భావాలను తెలియజేయడం, ఇతరులను ప్రేరేపించడం, నిర్ణయాలు తీసుకోవడం, ఒకరి ప్రవర్తనను అర్థం చేసుకోవడం, సమస్యలను పరిష్కరించడం మొ. ఎన్నో వ్యవహారాలలో కీలక పాత్ర వహించే భావప్రసార (కమ్యూనికేషన్) ప్రక్రియ యొక్క అర్థం, సమర్థవంతమైన భావప్రసార ప్రాముఖ్యత మరియు కమ్యూనికేషన్ ప్రక్రియలోని ప్రధానాంశాలను 'చెవిలో మాట' అనే ఒక ఆసక్తికరమైన ఆట ద్వారా నిర్వాహకులు సభ్యులకు వివరించడమైంది. అలాగే కమ్యూనికేషన్ ప్రక్రియలో వెర్బల్ మరియు నాన్–వెర్బల్ కమ్యూనికేషన్ లేక బాడీ లాంగ్వేజ్ ప్రాధాన్యత



గురించి వివరిస్తూ, భావప్రసారంలో వ్యక్తిగత రూపం (పెర్సనల్ అప్పియరెన్స్), హావభావాలు, వివిధ కదలికలు, భంగిమలు, ముఖ కవళికలు, స్పర్శ, కంటి చూపు, కంఠ స్వరం మొదలైన వాటికి వుండే ప్రత్యేక స్థానం నిర్వాహకులు సభ్యులకు అర్థమయ్యేలా చిన్నచిన్న కథలు, ఆటపాటలు, ఉదాహరణలు, కృత్యాల (Exercises) ద్వారా వివరించారు. ఒక రిపోర్టర్ ఒక సమర్ధవంతమైన కమ్యూనికేటరుగా వుండాల్సిన అవసరాన్ని వివరించడమే కాకుండా, ప్రతి ఒక్కరు ఈ సామర్థ్యాన్ని అలవరచుకోడానికి, మెరుగుపరచుకోవడానికి చేయవలసిన కృషిని కొన్ని ఎక్సైజర్స్ ద్వారా వారి అనుభవంలోకి వచ్చేటట్లుగా చేశారు. అధికారులకు ధరఖాస్తులు పెట్టడం, ఉత్తరాలు వ్రాయడంలో మెళకువలు, వీటిలో పాటించాల్సిన జాగ్రత్తలను వివరించి, గ్రూపుల్లో సభ్యులచే వీటిపై ప్రాక్టీస్ చేయించడం జరిగింది.

శిక్షణ చివరి రోజున
ఆదివాసీ రచయితల సంఘం,
రాష్ట్ర అధ్యక్షులు
శ్రీ కె. రామారావు దొర
ముఖ్య అతిథిగా విచ్చేసి,
సమాజంలో నేడు పత్రికా
రంగానికున్న ప్రాముఖ్యతను
మరియు ఒక టెలివిజన్ (టి.వి)
రిపోర్టరుగా తనకున్న
అనుభవాన్ని తోటి
ఆదివాసీ సభ్యులతో
పంచుకొన్నారు.

శిక్షణ చివరి రోజున ఆదివాసీ రచయితల సంఘం, రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కె. రామారావు దొర ముఖ్య అతిథిగా విచ్చేసి, సమాజంలో నేడు పత్రికా రంగానికున్న ప్రాముఖ్యతను మరియు ఒక టెలివిజన్ (టి.వి) రిపోర్టరుగా తనకున్న అనుభవాన్ని తోటి ఆదివాసీ సభ్యులతో పంచుకొన్నారు. ఆదివాసీ యువత ఈ రంగాన రాణించవలసిన తక్షణ ఆవశ్యకత, రిపోర్టర్లుగా/విలేకరులుగా మారిన ఆదివాసీ యువత తమ ప్రజల తరపున నిర్వహించాల్సిన కచ్చితమైన బాధ్యతలు, వారు కలిగివుండాల్సిన విలువలు లాంటి అనేక విషయాలను గురించి ఆయన వివరించారు. శిక్షణలో పాల్గొన్న చాలామంది ఆదివాసీ యువతీయువకులు ఈ శిక్షణ తమకు మంచి అవకాశమని, దీని ద్వారా మరింత కృషి చేసి పత్రికా రంగంలో స్థిరపడి, ఆదివాసీ సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయడానికి ప్రయత్నిస్తామని అన్నారు. ఈ మూడు రోజుల పాటు శిక్షణలో పాల్గొన్న ఆదివాసీ యువతీయువకులందరికీ ముఖ్య అతిథి చేతుల మీదుగా సర్టిఫికెట్స్ ప్రధానం జరిగింది.



**– ఇ. గౌరీశంకర్, పరిచయ్, లయ, అడ్డతీగల**

***(గమనిక : ఈ నాలుగు గ్రూపులు వ్రాసిన వ్యాసాలు ఈ సంచికలో వరుసగా ప్రచురించబడ్డాయి.)***



**కందుకూరమ్మ కాటుక పెట్టుకుంది? (గురువింద గింజ)**



## గిరిజన ప్రాంతాలలో బాక్సైట్ త్రవ్వకం హానికరం

*(లయ సంస్థ పాడేరు కార్యాలయంలో 2016, ఏప్రిల్ 11-13 తేదీలలో నిర్వహించిన "తెలుగు రిపోర్టర్స్" శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసీ యువత శిక్షణా కార్యక్రమంలో భాగంగా వ్రాసిన వ్యాసం.)*

విశాఖ జిల్లా చింతపల్లి / జెర్రెల, గూడెం కొత్తవీధి చుట్టుప్రక్కల గిరిజన ప్రాంతాలలో నెలకొనివున్న బాక్సైట్ నిక్షేపాలను వెలికి తీయాలనే అంశం గతంలో కూడా ఒకసారి చర్చల్లోకి వచ్చింది. ఎన్నో వాదోపవాదాలు, ప్రజా వ్యతిరేకతలు, ఆందోళనల తరువాత ప్రభుత్వం తన ప్రతిపాదన నుండి వెనక్కి తగ్గింది. ప్రస్తుతం ఈ అంశం మరోసారి వార్తలకెక్కింది. ఈసారి ఎలాగైనా దీన్ని వెలికితీసి, సొమ్ము చేసుకోవాలని గట్టి పట్టుదలతో నేటి ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేస్తుంది. ఈ సందర్భంలో బాక్సైట్ త్రవ్వకం వల్ల ముఖ్యంగా గిరిజన ప్రాంతాలకు కలుగబోయే విపత్తులపై చర్చించడం ఈ వ్యాసం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

**గత అనుభవాలను బట్టి చూస్తే, గనుల నుండి వచ్చే దుమ్ము, ధూళి, కాలుష్యం మూలంగా మైనింగ్ జరిగే చుట్టుప్రక్కల ప్రాంతాల్లో చాలా దూరం వరకూ గల భూముల్లో మొక్కలు మొలవడం కానీ, పంటలు పండడటం కానీ జరుగదని తెలుస్తుంది. వాతావరణం కలుషితమై, గాలి, నీరు, అడవి, జంతు సంపద వంటి ప్రకృతి వనరులన్నీ పూర్తిగా దెబ్బతింటాయి.**

గిరిజన ప్రాంతాలలో బాక్సైట్ త్రవ్వకం చేపట్టడం వల్ల ఎన్నో అనర్థాలు సంభవిస్తాయని, ముఖ్యంగా అటవీ వనరులకు, పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని ఎందరో పెద్దలు, అనుభవజ్ఞులు, మేధావులు, శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. త్రవ్వకం అంటూ చేపడితే, ముందుగా ఇక్కడ ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న వందలాది ఆదిమ జాతి గిరిజన కుటుంబాలు తమ అటవీ భూములు, ఫలసాయలకు పూర్తిగా దూరమై, తమ బ్రతుకుతెరువును కోల్పోతారు. గత అనుభవాలను బట్టి చూస్తే, గనుల నుండి వచ్చే దుమ్ము, ధూళి, కాలుష్యం మూలంగా మైనింగ్ జరిగే చుట్టుప్రక్కల ప్రాంతాల్లో చాలా దూరం వరకూ గల భూముల్లో మొక్కలు మొలవడం కానీ, పంటలు పండడటం కానీ జరుగదని తెలుస్తుంది. వాతావరణం కలుషితమై, గాలి, నీరు, అడవి, జంతు సంపద వంటి ప్రకృతి వనరులన్నీ పూర్తిగా దెబ్బతింటాయి.



ఇక్కడ బాక్సైట్ నిల్వలు ఉండడం వల్లనే కొండలపైన ఎన్నో నీటి ఊటలు నిత్యం పారుతున్నాయని, వీటిని తొలగిస్తే ఈ ఊటలు అంతరించిపోతాయని కొంతమంది శాస్త్రవేత్తలు చెబుతున్నారు. నిజానికి ఈ ఊటల ద్వారానే ఇక్కడ నీరు పుష్కలంగా దొరుకుతుంది. ఈ చెలమలలో నిత్యం పారే నీరు గిరిజనుల సాగుకే కాకుండా, ఇక్కడి కొండలపై నిత్యం పచ్చని అడవులు, ఎన్నో రకాల జీవరాశులు బ్రతకడానికి కూడా ముఖ్య ఆధారంగా వుంది.

వీటి ద్వారా స్థానిక ఆదివాసీలకు మంచి పంటలతో పాటు ప్రకృతి పంట, అంటే సాగు చేసే పని లేకుండానే అడవిలో సహజంగా దొరికే ఎన్నో రకాల కాయలు, పువ్వులు, ఆకులు, దుంపలు, తేనె, మూలికలు, కలప వంటి అటవీ ఫలసాయాలు పుష్కలంగా దొరుకుతున్నాయి. దీంతో ఆదివాసీలకు ఎంతో ఆహార భద్రత చేకూరుతుంది. ఒక వేళ రేపు గనుల త్రవ్వకం అంటూ జరిగితే ఇవన్నీ పూర్తిగా దూరమైపోయే పరిస్థితి ఏర్పడుతుంది. వందల ఎకరాల్లో అడవి సమూలంగా నాశనం అవుతుంది. కేవలం అటవీ సంపదపై ఆధారపడి బ్రతుకుతున్న లక్షలాది మంది ఆదివాసీల జీవితాలు పాడైపోతాయి. గనుల నుండి వచ్చే దుమ్ము, ధూళికి, ముఖ్యంగా శబ్ద కాలుష్యం వల్ల ఎన్నో వన్యప్రాణులు క్షీణిస్తాయి. ప్రపంచంలోనే ఎంతో నాణ్యమైనవిగా పేరుపొందిన ఇక్కడి కాఫీ, పసుపు తోటలతో పాటు రాజమా, అల్లం, కూరగాయల తోటలు, కుంకుళ్ళు, చింతపండు, సుగంధ ద్రవ్యాలు మరియు మసాలా దినుసుల వంటి అటవీ ఫలసాయాలు కనుమరుగైపోతాయి. బాక్సైట్ త్రవ్వకం మూలంగా ఎన్నో జీవజలాలు అంతరించిపోతాయి, మరెన్నో కొండలు శిధిలమైపోతాయి.

మరో ముఖ్యమైన సమస్య భూగర్భ జలాలు, ఈ గనుల నుండి వెలువడే బాక్సైట్ వ్యర్థాల వల్ల ఇవి కలుషితమై విషపూరితం అవుతాయి. ఇది ఒక్క ఆదివాసీల ఆరోగ్యాన్నే కాదు, మైదాన ప్రాంతాల నుండి వివిధ రకాల ఉద్యోగ వ్యాపారాల నిమిత్తం ఇక్కడికి వచ్చిన గిరిజనేతరుల ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తుంది. అంతేకాకుండా దిగువనున్న చాలా మైదాన ప్రాంతాలకు ఇదే నీరు ప్రవహిస్తుంది. కాబట్టి ఆయా ప్రాంతాలలో కూడా అనేక రకాల జబ్బుల వ్యాప్తికి ఇది కారణం అవుతుంది. ఈ గనుల నుండి వెదజల్లే వివిధ రకాల విషవాయువులు, కలుషితాల వల్ల క్రొత్త క్రొత్త జబ్బులు, గుండె, శ్వాసకోశ వ్యాధులు సోకే ప్రమాదం, కుర్రవయస్సులోనే వృద్ధాప్యం రావడం వంటి సమస్యలు ఎన్నో ఎదురవుతాయని తెలుస్తుంది.

అమాయకపు గిరిజనుల నెత్తిన ఇంతటి ప్రమాదకరమైన ప్రాజెక్టును మోపడంలో రాజకీయాల పాత్ర కూడా చాలా వుంది. ఎవరికి ఎలాంటి అనర్థాలు జరిగినా పట్టించుకోకుండా తాము డబ్బు సంపాదించుకోవడమే ప్రధాన లక్ష్యంగా అన్ని పార్టీల నాయకులు చూస్తున్నారు. గత ఎన్నికలలో ఎక్కువ మంది పోటీ చేయడానికి కూడా ఇదే ఉద్దేశ్యమని చెప్పవచ్చు. బయటివారి మాట అటుంచితే, తమ తోటి ప్రజలను కాపాడవలసిన స్థానిక గిరిజన నాయకులు సహితం ఎక్కువ మంది తమ స్వార్థ ప్రయోజనాల కోసమే పని చేస్తూ, గిరిజనేతర పెట్టుబడిదారులకు, కాంట్రాక్టర్లకు ఏజంట్లుగానూ, సహాయకులుగానూ మారుతున్నారు. అభివృద్ధి పేరుతోనో, కొందరి తాత్కాలికమైన ప్రయోజనాల కోసమో, మరొక దానికోసమో, శాశ్వతమైన ప్రకృతి వనరులను పాడుచేసుకోవడం, సమస్యలను కొనితెచ్చుకోవడం ఎంతమాత్రం తెలివైన పనికాదు. కాబట్టి ఈ ప్రయత్నాన్ని విరమించుకోవాలని ఆదివాసీ యువత ప్రతినిధులుగా మేమంతా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాము.



**- అంబేద్కర్ గ్రూపు**

(బి. నాగమణి, కె. మహేశ్వరి, ఎస్. మత్స్యకొండమ్మ, ఎం. మాధవరావు, ఎస్. సుమన్, జి. రాజు & ధన)

**ప్రపంచంలోనే ఎంతో నాణ్యమైనవిగా పేరుపొందిన ఇక్కడి కాఫీ, పసుపు తోటలతో పాటు రాజమా, అల్లం, కూరగాయల తోటలు, కుంకుళ్ళు, చింతపండు, సుగంధ ద్రవ్యాలు మరియు మసాలా దినుసుల వంటి అటవీ ఫలసాయాలు కనుమరుగైపోతాయి. బాక్సైట్ త్రవ్వకం మూలంగా ఎన్నో జీవజలాలు అంతరించిపోతాయి, మరెన్నో కొండలు శిధిలమైపోతాయి.**

**బయటివారి మాట అటుంచితే, తమ తోటి ప్రజలను కాపాడవలసిన స్థానిక గిరిజన నాయకులు సహితం ఎక్కువ మంది తమ స్వార్థ ప్రయోజనాల కోసమే పని చేస్తూ, గిరిజనేతర పెట్టుబడిదారులకు, కాంట్రాక్టర్లకు ఏజంట్లుగానూ, సహాయకులుగానూ మారుతున్నారు. అభివృద్ధి పేరుతోనో, కొందరి తాత్కాలికమైన ప్రయోజనాల కోసమో, మరొక దానికోసమో, శాశ్వతమైన ప్రకృతి వనరులను పాడుచేసుకోవడం, సమస్యలను కొనితెచ్చుకోవడం ఎంతమాత్రం తెలివైన పనికాదు.**

**తిక్కపిల్ల తీర్థం పోతూ అక్క మొగుడ్ని వెంటబెట్టుకు పోయిందట**




## ఆదివాసీ సమాజం - నేటి యువత

*(లయ సంస్థ పాడేరు కార్యాలయంలో 2016, ఏప్రిల్ 11-13 తేదీలలో నిర్వహించిన "తెలుగు రిపోర్టర్స్" శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసీ యువత శిక్షణా కార్యక్రమంలో భాగంగా వ్రాసిన వ్యాసం.)*

నేటి ఆదివాసీ సమాజాన్ని పరిశీలించి నట్లయితే అది ఎన్నో రకాల సమస్యలతో సతమతం అవుతుంది. వాటిలో చాలా వరకూ తక్షణ పరిష్కారం అవసరమైన సమస్యలు. ఒక్క ఆదివాసీ సమాజమేకాదు, ఏ సమాజంలోనైనా సమస్యల పరిష్కారంలో యువత పాత్ర చాలా కీలకమైనది. యువత చైతన్యవంతమైతే చాలా సమస్యలు పరిష్కారం అవుతాయి. తన సమాజం పట్ల, దాని సమస్యల పట్ల యువత మంచి అవగాహన, శ్రద్ధ, ఆలోచనా శక్తిని కలిగివుండి, వాటి పరిష్కార దిశగా కృషి చేసినప్పుడు ఆ సమాజం తప్పక ముందడుగు వేస్తుంది. ఏ సమాజంలోని సమస్యలను ఆ సమాజంలోని యువత అయితేనే బాగా అర్థం చేసుకొని, పరిష్కరించ గలుగుతుంది. అది చాలా అవసరం కూడా. అలా కాక వేరెవరో వాటిని పరిష్కరించడం సమాజానికి అవమానకరం, తక్కువతనం. పైగా దీనివల్ల ఆ సమాజం వేరొకరిపై ఆధారపడడం పెరిగిపోయి, అది బానిసత్వానికి దారితీస్తుంది. కొన్నిసార్లు ఇది మరికొన్ని క్రొత్త ఇబ్బందులకు, పతనానికి కూడా కారణం అవుతుంది. నిజానికి ఒక సమాజంలోని సమస్యలను బయటివారి కన్నా అదే సమాజంలోని సభ్యులు మాత్రమే బాగా అర్థం చేసుకోగలుగుతారు.

**ఏ సమాజంలోని సమస్యలను ఆ సమాజంలోని యువత అయితేనే బాగా అర్థం చేసుకొని, పరిష్కరించ గలుగుతుంది. అది చాలా అవసరం కూడా. అలా కాక వేరెవరో వాటిని పరిష్కరించడం సమాజానికి అవమానకరం, తక్కువతనం. పైగా దీనివల్ల ఆ సమాజం వేరొకరిపై ఆధారపడడం పెరిగిపోయి, అది బానిసత్వానికి దారితీస్తుంది. కొన్నిసార్లు ఇది మరికొన్ని క్రొత్త ఇబ్బందులకు, పతనానికి కూడా కారణం అవుతుంది.**

ఒకప్పటి ఆదివాసీ సమాజం ఆదివాసేతరులకు దూరంగా, పూర్తి స్వతంత్రత, స్వయంప్రతిపత్తులతో వుండేది. క్రమేపీ బయటి వారితో సంబంధాలు, వారిపై ఆధారపడడం బాగా పెరిగి, దాంతోపాటే సమస్యల తీవ్రత కూడా ఒక్కొక్కటిగా ఎక్కువైంది. ప్రస్తుత పరిస్థితి చక్కబడాలంటే ఆదివాసీ యువతలో కొంత మార్పు తప్పక అవసరం. నేటి ఆదివాసీ యువత, స్వశక్తిని, స్వయం ప్రతిపత్తిని కోల్పోవడానికి ఆదివాసీ సమాజాలకు ఇతర సమాజాలతో రోజురోజుకూ పెరుగుతూ వచ్చిన సంబంధాలు, ప్రపంచీకరణ, అభివృద్ధి పేరుతో వచ్చిన ఆదివాసీ వ్యతిరేక విధానాలు, వనరుల దోపిడి ముఖ్య కారణమైతే, వీటిని సరిగా అర్థం చేసుకోగలిగిన విద్య, అవగాహన, ఆలోచనా శక్తి, జీవన నైపుణ్యాలు మొదలైనవేవీ ఆదివాసీ యువతలో అభివృద్ధి కాకపోవడం, ఆదివాసీల ఆర్థిక, సామాజిక వెనకబాటుతనం, ప్రభుత్వాల నిర్లక్ష్యం, స్వార్థ రాజకీయాలు ఇలా అనేకం దీనికి తోడైనాయి.



నేడు చాలా ఆదివాసీ గ్రామాలు కనీసం ప్రభుత్వ గుర్తింపుకు కూడా నోచుకోలేదు. మూడొంతుల ఆదివాసీ గ్రామాల్లో విద్య, వైద్యం, త్రాగు నీరు, సాగు నీరు, రవాణా, ఉపాధి వంటి మౌలిక సదుపాయాలేవీ అందుబాటులో లేవు సరి కదా, ఆదివాసేతరుల దోపిడి, వారి ప్రభావం మాత్రం బాగా పెరిగింది. అందుబాటులో వుండే భూమి, అడవి బాగా క్షీణించాయి. దీంతో చాలా ఆదివాసీ గ్రామాల్లో ఎక్కువ మంది యువత నిరుద్యోగులుగా మారి, వలసలు పోయే పరిస్థితి. సంక్షేమ పథకలు, చట్టాలు ఎన్ని ఉన్నా, అవన్నీ కాగితాలకే పరిమితం, అమలుకు నోచుకోవు. అలాగని దీన్ని ప్రశ్నించగలిగే శక్తి సామర్థ్యాలు, అవగాహన ఇక్కడి ప్రజలకు ముఖ్యంగా యువతకు లేవు. ఒకవేళ ఏ ప్రభుత్వ అధికారికో, సంబంధిత శాఖకో తెలియజేద్దామంటే కనీసం 30 లేక 40 కిలోమీటర్లు నడిచి ప్రయణిస్తేకానీ వారిని చేరుకోవడం సాధ్యం కాదు. విద్య, సమాచార అవకాశాల విషయానికొస్తే, వాటి అందుబాటు, నిత్య జీవితంలో ఆదివాసీ యువతకు వీటి ఉపయోగం రెండూ అంతంత మాత్రమే. ఒకవేళ గ్రామాల్లో కొద్దో గొప్పో చదువుకొన్న యువత ఉన్నా, వారికి ఏమేమి అవకాశాలు ఉన్నాయో తెలియదు, ఒక ఉద్యోగానికి ధరఖాస్తు పెట్టాలంటే, ఎవరికి పెట్టాలో, ఎప్పుడు పెట్టాలో ఎలా పెట్టాలో తెలియదు.

నేటి ఆదివాసీ యువత కొద్దో గొప్పో చదువుకొన్నవారు లేక ఉద్యోగాలు చేస్తున్నవారితో సహా ఎక్కువ మంది సినిమా, మీడియా ఇంకా రకరకాల ప్రభావాల కారణంగా ఎన్నో రకాల వ్యసనాలకు, జల్సాలకు, విలాసాలకు అలవాటు పడుతున్నారు. దాంతో వీరు తమకు గల ఆర్థిక, సామాజిక, కుటుంబ బాధ్యతలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ఫలితంగా, వారి వారి కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా పూర్తిగా విచ్ఛిన్నమై, ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుంది. ఈ విషయంలో గ్రామాల్లోని ఒకప్పటి కట్టుబాట్లు, పెద్దల పట్ల గౌరవం లాంటివి చాలా వరకూ నశించి పోతున్నాయనే చెప్పాలి. వీటన్నిటి కారణంగా ఆదివాసీ యువత ఎన్నో రకాల మానసిక ఒత్తిడులకు, అనారోగ్యాలకు గురికావడం, హంతకులుగా/నేరస్తులుగా మారడం, కొట్లాడుకోవడం, ఇంట్లో ఆడవారిని వేదించడం లాంటివి అనేకం జరుగుతున్నాయి. ఇవి కొన్నిసార్లు గ్రామాల్లో హత్యలు, ఆత్మ హత్యలకు కూడా దారితీస్తున్నాయి.

రాజకీయాల విషయానికి వస్తే ఒకప్పటితో పోలిస్తే నేడు ఆదివాసి గ్రామాల్లో ఎన్నో పార్టీలు, మరెన్నో జెండాలు ఇంటికొకటి చొప్పున కనిపిస్తున్నాయి. రాశి పరంగా నేడు బాగా పెరిగిన పార్టీలు ఆదివాసీ యువతలో రాజకీయ చైతన్యాన్ని పెంపొందించడానికి బదులు నిరుద్యోగ యవతకు కేవలం ఒక కాలక్షేప మార్గంగానూ, ప్రజల మధ్య రకరకాల విభేదాలను సృష్టించడంలోనూ మాత్రమే ఎక్కువ ఫలితాలు సాధించాయని చెప్పాలి. ఎన్నికల సమయంలో ఇవి ముఖ్యంగా నిరుద్యోగ యువతను ఆకర్షించి, వీరిని అక్రమాలకు, అవినీతికి, తప్పుడు పనులకు ఉపయోగించుకొంటూ, తమ పబ్బం గడుపు కొంటున్నాయి తప్పితే, నిజమైన సుస్థిర స్వయం పాలనను అందించడం లేదు. ఆదివాసీ ప్రాంతాలలో రోజురోజుకీ పెరుగుతున్న సమస్యల దృష్ట్యా, ఈ విషమ పరిస్థితుల నుండి యువత బయటపడి, నిజమైన అభివృద్ధి పథం వైపు నడవ వలసిన అవసరం ఎంతైనా వుంది.

ఇందుకోసం ఆదివాసీ యువత ఉన్నతమైన చదువులను, విజ్ఞానాన్ని సాధించాలి, ఉన్న అవకాశాలను అన్నిటినీ అందిపుచ్చుకోవాలి, ఆర్థికంగా



నేడు చాలా ఆదివాసీ గ్రామాలు కనీసం ప్రభుత్వ గుర్తింపుకు కూడా నోచుకోలేదు. మూడొంతుల ఆదివాసీ గ్రామాల్లో విద్య, వైద్యం, త్రాగు నీరు, సాగు నీరు, రవాణా, ఉపాధి వంటి మౌలిక సదుపాయాలేవీ అందుబాటులో లేవు సరి కదా, ఆదివాసేతరుల దోపిడి, వారి ప్రభావం మాత్రం బాగా పెరిగింది. అందుబాటులో వుండే భూమి, అడవి బాగా క్షీణించాయి. దీంతో చాలా ఆదివాసీ గ్రామాల్లో ఎక్కువ మంది యువత నిరుద్యోగులుగా మారి, వలసలు పోయే పరిస్థితి.

రాజకీయాల విషయానికి వస్తే ఒకప్పటితో పోలిస్తే నేడు ఆదివాసి గ్రామాల్లో ఎన్నో పార్టీలు, మరెన్నో జెండాలు ఇంటికొకటి చొప్పున కనిపిస్తున్నాయి. రాశి పరంగా నేడు బాగా పెరిగిన పార్టీలు ఆదివాసీ యువతలో రాజకీయ చైతన్యాన్ని పెంపొందించడానికి బదులు నిరుద్యోగ యవతకు కేవలం ఒక కాలక్షేప మార్గంగానూ, ప్రజల మధ్య రకరకాల విభేదాలను సృష్టించడంలోనూ మాత్రమే ఎక్కువ ఫలితాలు సాధించాయని చెప్పాలి.

**కంటికి కనబడుతుంది కానీ గుప్పెట్లో పట్టను వీలు కాదు? (పొగ)**

ఎదగాలి. ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు టి.వి. సినిమా, కంప్యూటర్, సెల్ ఫోన్ వంటి సాంకేతిక పరిజ్ఞానం చాలా ఎక్కువగా అందుబాటులోకి వచ్చింది. దీన్ని మనం సరిగా ఉపయోగించుకో గలిగితే, చాలా సమస్యలను పరిష్కరించుకోవచ్చు. ఉదాహరణకు సెల్‌ఫోనునే తీసుకొందాం, మన గ్రామాల్లో టీచరు, స్టూడెంట్ వంటి చదువుకొన్న వ్యక్తులు మొదలుకొని పశువులు కాసే పిల్లవాడి దాకా ప్రతిఒక్కరు దీన్ని ఉపయోగిస్తున్నారు. దీన్ని కేవలం సాధారణ సమాచారం, వినోదం లేక కాలక్షేపం కోసం మాత్రమే ఉపయోగించడం కాకుండా చదువు, ఉద్యోగాలకు సంబందించిన సమాచారం, అవకాశాల దగ్గరి నుండి అవసరమైన విద్య, ఆరోగ్యం, వ్యాపారం, ప్రభుత్వ పధకాలు, చట్టాలు, కార్యక్రమాల వరకు ఎన్నో విషయాలు తెలుసుకోవడానికి, నేర్చుకోవడానికి, అలాగే మన సమస్యల పరిష్కరించుకోవడానికి కూడా దీన్ని ఎంతో బాగా వాడుకోవచ్చు. అయితే దురదృష్టవశాత్తు నేడు మన ఆదివాసీ యువత దీన్ని సద్వినియోగంకన్నా, దుర్వినియోగానికి లేక కాలక్షేపానికే ఎక్కువగా ఉపయోగిస్తుంది. అలాగే ఇంటర్ నెట్ కూడా ఈ పరిస్థితిలో తప్పక మార్పు రావాలి.

మార్పు రావాలంటే, ఆదివాసీ యువత ఆలోచనా దృక్పధంలో మార్పు రావాలి. జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను, ఆశయాలను, అభిరుచులను కలిగి, వాటి సాధనకు కృషి చేయాలి. జీవితంలో ఎంతో కొంత అభివృద్ధి సాధించినవారు తమ తరువాతి తరానికి అవసరమైన చేయూతనిస్తూ, ఆదర్శంగా నిలవాలి. సమాజంలోని తన ఆదివాసీ గ్రామాల, ప్రజల అభివృద్ధికి తన వంతు పని చేయాలని నిరంతరం భావించాలి. ఇదే సమయంలో మన ఉనికిని, ఉన్నతికి, ప్రకృతి సంరక్షణకు కారణమైన మన ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను గుర్తించి, ఎప్పటికీ వాటిని కాపాడుకొనే ప్రయత్నం చేయాలి. స్వచ్ఛంధ సేవా సంస్థల కృషి వల్లనైతే నేమీ, మరొకటైతేనేమీ ఇప్పుడిప్పుడే అదీ కొద్దిమంది విషయంలోనే అయినప్పటికీ ఆదివాసీ యువత దృష్టి ఒక మంచి (పోజిటివ్) మార్పు వైపుకు మరలుతున్నట్లు కనిపిస్తుంది. వ్యక్తిగత అభివృద్ధిలోనూ, ప్రజా సమస్యల పరిష్కారానికి వాటిని ప్రభుత్వ దృష్టికి తేవడంలోనూ, స్వయంగా గానీ / సంఘాలద్వారా కృషి చేయడంలోనూ వీరు మంచి ప్రయత్నాలే చేస్తున్నారు. ఇది మరింత విస్తరించాలని, విస్తరిస్తుందని ఆశిద్దాం.



"ఒక దీపమై వెలిగి, వేయి దీపాలు వెలిగిద్దాం"

**- ఉదయించే సూర్యుడు**

(ఎన్. గీతారాణి, ఎం. కుమారి, పి. రాణిబాయ్, బి. గణేష్, ఎ. వినీత్, జె. శంకర్, కె. కాంతారావు, పి. చిన్నారావు)



**మార్పు రావాలంటే, ఆదివాసీ యువత ఆలోచనా దృక్పధంలో మార్పు రావాలి. జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను, ఆశయాలను, అభిరుచులను కలిగి, వాటి సాధనకు కృషి చేయాలి. జీవితంలో ఎంతో కొంత అభివృద్ధి సాధించినవారు తమ తరువాతి తరానికి అవసరమైన చేయూతనిస్తూ, ఆదర్శంగా నిలవాలి. సమాజంలోని తన ఆదివాసీ గ్రామాల, ప్రజల అభివృద్ధికి తన వంతు పని చేయాలని నిరంతరం భావించాలి.**



## ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు

*(లయ సంస్థ పాడేరు కార్యాలయంలో 2016, ఏప్రిల్ 11-13 తేదీలలో నిర్వహించిన "తెలుగు రిపోర్టర్స్" శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసీ యువత శిక్షణా కార్యక్రమంలో భాగంగా వ్రాసిన వ్యాసం.)*


సాధారణంగా ఏదైనా ఒక తెగ / జాతి గుర్తింపు అనేది దాని సంస్కృతి, సంప్రదాయాలపైనే ఆధారపడి వుంటుంది. ఆదివాసీల విషయంలో ఇది మరింత అక్షర సత్యం, మైదాన ప్రాంతాల ప్రజల సంస్కృతితో పోల్చినప్పుడు, కొండకోనల్లోని ఆదివాసీల సంస్కృతి ఎంతో భిన్నమైంది. ఆదివాసిల్లోనే ఒక తెగ సంస్కృతికి, మరో తెగ సంస్కృతికి మధ్య కచ్చితమైన బేదం, కొంత సారూప్యత వుంటాయి.


సంస్కృతి అనేది కేవలం ఒక మనిషికో, కుటుంబానికో లేక గ్రామానికో సంబందించినదై కాకుండా ఒక సమూహానికి లేక తెగకు సంబందించినదై ఉంటుంది. ఒక మానవ సమూహం (తెగ) కొన్ని తరాల పాటు ఒక దగ్గర కలసిమెలసి బ్రతుకుతున్నప్పుడు, వారంతా కలసి పాటించే ఆచార వ్యవహారాలు, వారి నమ్మకాలు, పూజించే దేవుళ్ళు, దేవతలు, వారు చేసుకొనే పండుగలు, పాటించే కట్టుబాట్లు, నీతినియమాలు, పెళ్లిళ్లు, పేరంటాలు, మాట్లాడే భాష, వ్రాసే వ్రాత, ఆడే ఆట, పాడే పాట, కట్టే కట్టు, బొట్టు, ప్రవర్తన, ఆలోచన, కట్టడాలు, కళలు మొదలైన అనేక అంశాల సమాహారమే ఆ ప్రత్యేక తెగ / జాతి యొక్క సంస్కృతిగా చెప్పవచ్చు. సాధారణంగా వీటినే సంస్కృతి, సంప్రదాయాలని పిలుస్తుంటారు. ఇవి ఏ తెగకు (సమూహానికి) ఆ తెగకే ప్రత్యేకంగా ఉంటాయి. ఈ సంస్కృతి, సంప్రదాయాలనేవి ఒక్క రోజులోనో లేక ఒక్క తరంలోనో ఏర్పడినవి కావు. ఇవి తరతరాలుగా వారసత్వంగా వచ్చే ఉమ్మడి సంపద.

సాధారణంగా ఏదైనా ఒక తెగ / జాతి గుర్తింపు అనేది దాని సంస్కృతి, సంప్రదాయాలపైనే ఆధారపడి వుంటుంది. ఆదివాసీల విషయంలో ఇది మరింత అక్షర సత్యం, మైదాన ప్రాంతాల ప్రజల సంస్కృతితో పోల్చినప్పుడు, కొండకోనల్లోని ఆదివాసీల సంస్కృతి ఎంతో భిన్నమైంది. ఆదివాసిల్లోనే ఒక తెగ సంస్కృతికి, మరో తెగ సంస్కృతికి మధ్య కచ్చితమైన బేదం, కొంత సారూప్యత వుంటాయి. ఆదివాసీల సంస్కృతి మొత్తం ప్రకృతితో ముడిపడి వుంటుంది. ప్రకృతి ఆరాధన, సంరక్షణ దాని ముఖ్య లక్షణంగా వుంటుంది. ఆదివాసీ తెగలలో సాధారణంగా ఏ తెగకు ఆ తెగ గ్రామస్థాయిలో ఒక పెద్దను (గురవడ్ని) కలిగివుంటాయి. ఆయన తమ సంస్కృతికి ఎటువంటి భంగం కలుగకుండా బాద్యత వహిస్తూ, ప్రజలందర్నీ నడిపిస్తాడు.



అయితే, ఈ ప్రపంచంలో ఆదివాసీ సంస్కృతితో సహా ఏ సంస్కృతీ ఎల్లకాలం ఒకేలా స్థిరంగా వుంటుందని చెప్పలేము. కాలక్రమంలో అది ఎన్నో మార్పులకు గురవుతూ వస్తుంది. ఆదివాసీ తెగల సంస్కృతి కూడా నేడు ఎన్నోకారణాల వల్ల, అనేక మార్పులకు

**నరాల మీద పుండు, నడమంత్రపు సిరి మాలావు తీపి.**

గురవుతుంది. ఆదివాసేతర సమూహాలతో పెరుగుతున్న సంబందాలు, ప్రయాణ, ప్రసార సాధనాలు, చదువులు మొదలైన మార్పులు ఇందుకు ముఖ్య కారణం. ఫలితంగా నేడు ఆదివాసీ సంస్కృతిలోకి ఎన్నో క్రొత్త క్రొత్త విషయాలు వచ్చి చేరడం, పాతవి పోవడం జరుగుతునిది. అయితే ఈ మార్పుల వల్ల ప్రయోజనం కన్నా ఆదివాసీలు వారి ఉనికిని కోల్పోవడానికి, ప్రకృతి వినాశనానికే ఎక్కువగా తోడ్పడుతున్నాయి. కాబట్టి ఆదివాసీలు ప్రతికూల మార్పులకు దూరంగా వుంటూ, తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి. ఇందుకు ఆదివాసీ ప్రజల మధ్య ఐక్యత, తమ సంస్కృతి పట్ల మంచి అవగాహన చాలా ముఖ్యం. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల్లో పండుగలు ప్రధానమైనవి. ప్రస్తుతం ఒక రెండు ముఖ్యమైన ఆదివాసీ పండుగలను గూర్చి ఇక్కడ వివరంగా తెలుసుకొందాం.

నేడు ఆదివాసీ సంస్కృతిలోకి ఎన్నో క్రొత్త క్రొత్త విషయాలు వచ్చి చేరడం, పాతవి పోవడం జరుగుతునిది. అయితే ఈ మార్పుల వల్ల ప్రయోజనం కన్నా ఆదివాసీలు వారి ఉనికిని కోల్పోవడానికి, ప్రకృతి వినాశనానికే ఎక్కువగా తోడ్పడుతున్నాయి. కాబట్టి ఆదివాసీలు ప్రతికూల మార్పులకు దూరంగా వుంటూ, తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి.

**అమ్మవారి పండుగ (జాతర) :**

విజయనగరం, శ్రీకాకుళం రెండు జిల్లాల్లోని ఆదివాసీలు ప్రతి సంవత్సరం అమ్మవారి పండుగను ఘనంగా నిర్వహిస్తారు. ఇది గ్రామ దేవత పండుగ, పండుగ జరపాల్సిన సమయం దగ్గరపడిన వెంటనే, ఊరి ప్రజలంతా కలసి ఎజ్జోని/గురవని దగ్గరికి వెళ్ళి, ఏ రోజు పండుగను చెయ్యాలో ముహూర్తం నిర్ణయించమని కోరుతారు. ఆ తరువాత ఒక రోజు గురవడు ఊరులోని అంగట వీధి వద్దకు వచ్చి కూర్చొని, ఊరిలో ప్రతి ఇంటి నుంచి ఒక పిడికెడు బియ్యం రప్పించి, వాటితో అంగట వీధి దగ్గర "కానిక" వేస్తాడు. 'కానిక' వేయడమంటే, వారు తెచ్చిన బియ్యాన్ని నేలపై పోసి పలుచగా పరచి, కళ్ళు మూసుకొని, ఏవో మంత్రాలు చదువుతూ, గ్రామస్తులు చేయ తలపెట్టిన ఈ పనిలో సమస్యలు / ఆటంకాలు ఏమైనా ఎదురయ్యే అవకాశం ఉందేమోనని దివ్య దృష్టితో చూస్తాడు. ఒకవేళ ఏమైనా దోషాలు పున్నట్లయితే, వాటిని ఎలా పరిష్కారం చేసుకోవాలో కూడా ఈ ఎజ్జోడు గ్రామస్తులకు వివరిస్తాడు.

'కానిక' వేయడమంటే, వారు తెచ్చిన బియ్యాన్ని నేలపై పోసి పలుచగా పరచి, కళ్ళు మూసుకొని, ఏవో మంత్రాలు చదువుతూ, గ్రామస్తులు చేయ తలపెట్టిన ఈ పనిలో సమస్యలు / ఆటంకాలు ఏమైనా ఎదురయ్యే అవకాశం ఉందేమోనని దివ్య దృష్టితో చూస్తాడు. ఒకవేళ ఏమైనా దోషాలు పున్నట్లయితే, వాటిని ఎలా పరిష్కారం చేసుకోవాలో కూడా ఈ ఎజ్జోడు గ్రామస్తులకు వివరిస్తాడు.

సాధారణంగా అలా 'కానిక' వేసిన తరువాతి ఆదివారంనాడు ఉజ్జడ తోలుదామని ఎజ్జోడు చెబుతాడు. గ్రామంలోని ప్రజలు తమ ఇంట్లోవున్న మునగ ఆకులు, బియ్యం, పసుపు తెచ్చి, కలిపి వండుతారు. వెదురు కర్రలతో రెండు చక్రాల బండి తయారు చేస్తారు. ఆ బండిపైన ఒక గంపను పెడతారు. ఊళ్ళోని ప్రజలు కోరికల మేరకు గుడ్డలను ఒక్కొక్కరు ఒక్కోరకమైన ఎరుపు, నలుపు, పసుపు రంగుల్లో ముంచి, ఆ గంప పైన వేస్తారు. దీనిని ఉజ్జడి బండి అంటారు. ఈ బండిని గ్రామ సంధి (పొలిమేర) దగ్గరకు తీసుకొని పెళ్ళి వుంచుతారు. మునగ ఆకులతో వండిన ప్రసాదాన్ని సంధి దేవతకు నైవేద్యంగా పెడతారు. అలాగే ఒక కోడి పిల్లను, తమ వెంట తీసుకువెళ్లిన ఇతర అన్ని వస్తువులను అక్కడ వదిలిపెట్టి ఇంటికి వచ్చి, తలంటు స్నానం చేసి లోపలికి వెళతారు.

అందరూ ఇంటికి వచ్చిన తరువాత, ఊరికి తూర్పు మరియు పడమర దిక్కుల్లో ఊరి చివర వేప కొమ్మలతో తోరణాలు కడతారు. పండుగ చేయడానికి ఎజ్జోడు (గురవడు) ముందుగానే ముహూర్తం నిర్ణయించి వుంచుతాడు. సాధారణంగా పండుగ మంగళవారాలు చేస్తారు. అంతకు ముందు శుక్రవారం నుండి పండుగ పనులు మొదలు పెట్టి, పండుగకు కావలసిన సరుకులు సేకరించుకొంటారు. శుక్రవారం ఉదయం "పాల జంగెడ" తీసుకువస్తారు. దాన్ని గున్నేదురు పూలతో అలంకరిస్తారు. అదే రోజు సాయంకాలం ఐదు ఘటాల (కుండల) ను తీసుకువస్తారు. వీటికి పసుపు, కుంకుమలతో బొట్లు పెట్టి అలంకరిస్తారు.



ఈ అమ్మవారి ఘటాలను కొంతమంది నెత్తిన పెట్టుకొని ఒకరి తరువాత ఒకరు మార్చుకొంటూ ఊరంతా ఊరేగిస్తారు. అయితే ఈ ఘటాలను

మొయ్యదలచుకొన్నవారు ఆ రోజంతా ఉపవాసంతో ఎంతో నిష్ఠగా వుండాలి. మిగిలిన వారంతా వారి వెనుక డప్పులు, ఇతర మేళతాళాలతో, నృత్యాలు చేస్తూ, ఈలలు వేసుకొంటూ నడుస్తుంటే, ఈ సందడికి ఘటాలు మోసేవారిలో కొందరికి పూనకాలు కూడా వస్తాయి. ఊరేగింపు పూర్తయిన తరువాత ఘటాలను ఊరి మధ్యన వుంచుతారు. ఈ విధంగా ఐదు రోజులు పండుగ జరుగుతుంది. మూడవ రోజున భక్తులు అగ్ని గుండం ఏర్పరుస్తారు. గ్రామంలోని ప్రజలందరూ ఈ నిప్పుల గుండం తొక్కుతారు. ఆరవ రోజున అమ్మవారి ఘటాలను జాతర వద్ద వదిలి 'అనుపు' ఉత్సవం చేసుకొంటారు. ఈ రోజు గ్రామంలోని ప్రతి ఒక్క కుటుంబంవారు గ్రామ దేవతకు (అమ్మవారికి) కోళ్ళను లేక మేకలను బలిస్తారు. ఇరుగుపొరుగువారు ఒకరికొకరు రంగులు అద్దు కొంటూ ఆనందంగా గడుపుతారు. ప్రతి ఒక్క కుటుంబం తమ బంధుమిత్రులను ఇళ్లకు పిలుచుకొని, రకరకాల పిండివంటలు, మాంసం, మందు మొదలైన వాటితో విందులు చేసుకొంటారు. ఈ విధంగా ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా అమ్మవారి పండుగను జరుపుకొంటే, గ్రామంలోని ప్రజలు, పాడిపంటలు బాగుంటాయని, అందరూ ఆరోగ్యంగా ఉంటారనేది ఆదివాసీలకు గల బలమైన నమ్మకం.

ఘటాలను మొయ్యదలచుకొన్నవారు ఆ రోజంతా ఉపవాసంతో ఎంతో నిష్ఠగా వుండాలి. మిగిలిన వారంతా వారి వెనుక డప్పులు, ఇతర మేళతాళాలతో, నృత్యాలు చేస్తూ, ఈలలు వేసుకొంటూ నడుస్తుంటే, ఈ సందడికి ఘటాలు మోసేవారిలో కొందరికి పూనకాలు కూడా వస్తాయి. ఊరేగింపు పూర్తయిన తరువాత ఘటాలను ఊరి మధ్యన వుంచుతారు. ఈ విధంగా ఐదు రోజులు పండుగ జరుగుతుంది.

**కొర్ర కొత్త పండుగ :**

ఆదివాసీలు తాము చేసే సాగులో ఎన్నో రకాల పంటలను పండిస్తుంటారు. వీటిలో కొర్రలు, సామలు, గంటెలు, గుమ్మడి వంటి పంటలు కొత్త పంటలు, అంటే సంవత్సరంలో ముందుగా వచ్చే పంటలు. వీటిని ఆదివాసీలు సాధారణంగా పోడు వ్యవసాయంలోనే పండిస్తారు. పెద్దల ద్వారా ఎప్పటినుండో వస్తున్న సాంప్రదాయం ప్రకారం ఆదివాసీలు తాము పండించిన కొత్త పంటలను కొద్దిగా తీసుకువెళ్లి గుడి పూజారికిచ్చి, గ్రామ దేవత ముందు ఉంచమంటారు. పూజారి వీటిలో కొర్రలు, సామలు, గంటెలు వంటి చిరుధాన్యాలను దంచి, వాటితో వండిన వంటకాన్ని తమ గ్రామ దేవతకు నైవేద్యంగా సమర్పిస్తారు.

తరువాత గ్రామస్తులంతా తమ తమ పొలాల్లో కొత్తగా పండిన కూరగాయలు, ఇతర పంటలతో వంట సిద్ధం చేసి, ఇంట్లో దేవుడి మూల నైవేద్యం పెడతారు. అక్కడ కోడిని కోసి, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకొంటారు. తరువాత బంధుమిత్రులంతా కలసి ఆ వంటకాలను ఆనందంగా భుజిస్తారు. ఈ పండుగ చేయకుండా గ్రామంలో ఎవరూ పొలంలో కొత్తగా వచ్చిన కూరగాయను కానీ, పంటను కానీ తినరు. పండుగ చేయకుండా గ్రామంలో ఎవరైనా కొత్త పంటను తినడం కానీ, అమ్మడం కానీ చేస్తే, ఆ కుటునిబానికి ఏదో ఒక నష్టం జరుగుతుందని ఆదివాసీల నమ్మకం.

గ్రామస్తులంతా తమ తమ పొలాల్లో కొత్తగా పండిన కూరగాయలు, ఇతర పంటలతో వంట సిద్ధం చేసి, ఇంట్లో దేవుడి మూల నైవేద్యం పెడతారు. అక్కడ కోడిని కోసి, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకొంటారు. తరువాత బంధుమిత్రులంతా కలసి ఆ వంటకాలను ఆనందంగా భుజిస్తారు. ఈ పండుగ చేయకుండా గ్రామంలో ఎవరూ పొలంలో కొత్తగా వచ్చిన కూరగాయను కానీ, పంటను కానీ తినరు.

దీనివల్ల ప్రకృతి విషయంలోగానీ, పంటల విషయంలోగానీ ఒక కట్టు లేక క్రమ పద్ధతి అంటూ వుంటుంది. ఇటువంటి ఆదివాసీ పండుగలు, ఆచారవ్యవహారాలు ఇంకా ఎన్నో ఉన్నాయి. ఇవన్నీ చాలా వరకూ ప్రకృతిని, పరిసరాలను, ఆదివాసీల ఉనికిని పరిరక్షించేవేనని చెప్పవచ్చు. కాబట్టి వీటిని కాపాడుకోవలసిన అవసరం మన ఆదివాసీలపై ఎంతైనా వుంది. మన ఆదివాసీ సోదర సోదరీమణులు ముఖ్యంగా యువతీయువకులు దీన్ని గుర్తిస్తారని ఆశిస్తూ...



– విక్టరీ గ్రూపు

(ఈ. మహాలక్ష్మి., ఎస్. సంధ్యారాణి, బి. అనిల్ కుమార్, జి. రమణ, కె. కన్నారావు, జి. రాజు, సి.హెచ్. మహేష్)

గంపెడు తుమ్మల్లో గూనెద్దు రంకె వేసింది? (తుపాకి)



# ఆదివాసీ వ్యవసాయం - మార్పులు

*(లయ సంస్థ పాడేరు కార్యాలయంలో 2016, ఏప్రిల్ 11-13 తేదీలలో నిర్వహించిన "తెలుగు రిపోర్టర్స్" శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసీ యువత శిక్షణా కార్యక్రమంలో భాగంగా వ్రాసిన వ్యాసం.)*

దేశంలో ఎక్కడైనా ఆదివాసీ ప్రజలు ఎక్కువ మంది ప్రధానంగా వ్యవసాయం మరియు అటవీ ఫలసాయాల సేకరణపైనే ఆధారపడి జీవిస్తుంటారు. ఈ రెండింటిలో కూడా వ్యవసాయమే ముఖ్య జీవనాధారం అని చెప్పవచ్చు. అయితే వీరి వ్యవసాయం మొత్తం వర్షాధారమైన మరియు సంప్రదాయబద్ధమైన వ్యవసాయం, గ్రామాల్లో సమతలంగా ఉండే సాధారణ భూముల్లో మెట్ట వ్యవసాయాన్ని, చుట్టుప్రక్కల కొండలపైన లేక కొండవాలుల్లో 'కొండపోడు' (పోడు వ్యవసాయం)ను చేస్తుంటారు. పోడు వ్యవసాయం పూర్తిగా ప్రకృతిసిద్ధమైన వ్యవసాయ విధానం. ఇందులో ప్రత్యేకించి వ్యవసాయ పనులు ఏమీ చేపట్టవలసిన అవసరం ఉండదు. కొండవాలుల్లోని చిన్న, చిన్న తుప్పలను నరికి, వాటిని తగులబెట్టి, వర్షాలు కురిసిన వెంటనే ఆ బూడిదలోనే విత్తనాలు చల్లడం, పంటకాలం పూర్తికాగానే పంటను కోసి తెచ్చుకోవడం మాత్రమే ఇందులో జరుగుతుంది. అలా రెండు, మూడు సంవత్సరాలు చేసిన తరువాత, కొద్దికాలం పాటు ఆ ప్రదేశాన్ని వదిలిపెట్టి మరో చోటును సాగుకు ఎంచుకొంటారు. ఇలా వదిలిన ప్రదేశంలో కొంతకాలానికి తిరిగి తుప్పలు, చెట్లు పెరిగి మళ్ళీ సాగుకు సిద్ధం అవుతుంది. పోడు వ్యవసాయం ఇలా వేరు వేరు చోట్ల, విడతల (షిఫ్టు) వారీగా జరుగుతుంది.


పోడు వ్యవసాయం
పూర్తిగా ప్రకృతిసిద్ధమైన
వ్యవసాయ విధానం.
ఇందులో ప్రత్యేకించి వ్యవసాయ
పనులు ఏమీ చేపట్టవలసిన
అవసరం ఉండదు.
కొండవాలుల్లోని చిన్న,
చిన్న తుప్పలను నరికి,
వాటిని తగులబెట్టి, వర్షాలు
కురిసిన వెంటనే ఆ బూడిదలోనే
విత్తనాలు చల్లడం,
పంటకాలం పూర్తికాగానే
పంటను కోసి తెచ్చుకోవడం
మాత్రమే ఇందులో
జరుగుతుంది.


అధిక శారీరక శ్రమ, ఎక్కువ పెట్టుబడి అంతగా అవసరంలేని, ప్రకృతిసిద్ధమైన 'కొండపోడు' విధానానికి ఆదివాసీల వ్యవసాయంలో ఒక ప్రత్యేకమైన స్థానం వుంది. గతంలో అడవి ఎక్కువగా ఉండడం, వాతావరణం బాగుండడం వల్ల అదునుకు అంటే ప్రతి సంవత్సరం ఏప్రిల్, మే, జూన్ ఈ మూడు నెలల్లో తొలి వర్షాలు తప్పక కురిసేవి. దానికి ముందే ఆదివాసీలు కొండవాలుల్లో పోడును నరికి, భూమిని సిద్ధంచేసి పెట్టుకొనేవారు. వర్షాలు పడిన వెంటనే దానిలో చోడి, సామ, గంటి, కొర్ర, జొన్న, సజ్జ వంటి చిరు ధాన్యాలు, కొండ కందులు, బొబ్బర్ల వంటి పప్పు దినుసులు, అలుసులు, నువ్వులు మొదలైన నూనె గింజలు పండిస్తారు. వీటిలో కొన్నింటిని కలిపి మిశ్రమ పంటలుగా చల్లేవారు. అందువల్ల పంటంతా ఒకేసారి కాకుండా వేరు వేరు కాలాల్లో చేతికి వస్తుంది, అలాగే ఒకవేళ ఏదైనా ఒక పంట పోయినా మరో పంట పండేది.



అలాగే మెట్ట వ్యవసాయం విషయానికి వస్తే, ఒకప్పుడు వాతావరణ పరిస్థితులు బాగుండేవి, సకాలంలో వర్షాలు పడేవి కాబట్టి, ఏప్రిల్ మాసంలో 'ఉగాది' పండుగ రోజు ప్రతిఒక్క ఆదివాసీ రైతు తెల్లవారు జామునే నిద్రలేచి, నాగలి కట్టి 'ఏరువాక' తోలేవారు. ఇక అప్పటి నుంచి చిన్నపాటి వర్షం కురిసినప్పుడల్లా పొడి దుక్కులు చేస్తుండేవారు. జూన్ మాసంలో తొలకరి జల్లులు పడగానే మరోసారి మెత్తగా దుక్కులు చేసి, విత్తనాలు జల్లుకొనేవారు. మెట్టసాగులో కూడా పోడులో వేసే చిరు ధాన్యాలన్నీ వేస్తారు. జనవరి నుండి ఏప్రిల్ మధ్య "పోనస్" పంట కూడా వేసేవారు. వరి ధాన్యాలు – సన్నధాన్యం, లిమలసేరు, ఎర్ర ధాన్యం, ఒడిసా సారం, ఇసుక రవ్వలు, పొట్టి ధాన్యం మొదలైన సంప్రదాయ, స్థానిక విత్తనాలు అనేకం సాగు చేసేవారు. వీటన్నిటి కారణంగా ఆదివాసీలకు సంవత్సరం పొడవునా ఆహార భద్రత ఉండేది. పూర్వ కాలపు ఆదివాసీ వ్యవసాయానికి యంత్ర పరికరాలు, పనిముట్లతో కూడా అంతగా అవసరం ఉండేది కాదు. పోడులో కేవలం గొడ్డలి, బొరిగె, చెక్క, కత్తి, కొడవలి, మెట్టులో వీటితోపాటు అదనంగా నాగలి, పార, పట్టే (నొల్ల బల్ల) మాత్రమే వాడేవారు. నాటి ఆదివాసీలకు రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకం అస్సలు తెలియదు. కేవలం పశువుల గెత్తం/పెంట, పచ్చిరొట్ట వంటి సేంద్రియాలను లేక ఇతర కంపోస్టు ఎరువులను మాత్రమే వాడేవారు. పొడి దుక్కుల వల్ల పురుగులు, తెగుళ్లు కూడా ఎక్కువగా సోకేవి కావు. ఒకవేళ సోకినా, కేవలం వేప నూని, వేప పిండి లేక కషాయం లాంటి సంప్రదాయక మందులనే స్ప్రే చేసుకొనేవారు. వీటి వల్ల రైతన్నకు పెద్దగా ఖర్చు కూడా అయ్యేది కాదు. ఎక్కువ మంది సొంతగా పండిచుకొన్న ఆహార ధాన్యాలనే తినేవారు. ఇవి ఎంతో పౌష్టిక విలువలను కలిగి వుండేవి. వ్యవసాయం ప్రధానంగా తమ కుటుంబ అవసరాల కోసమే చేసేవారు తప్పితే, వాణిజ్య అవసరాల కోసం కాదు. పండిన పంటలో తమకు సంవత్సరం అంతటకు సరిపడే ధాన్యం దాచుకొని, మిగిలినది అమ్మేవారు.

కానీ ఇప్పుడు ఆదివాసీ ప్రాంతాలలో వ్యవసాయం ఇలా లేదు. అభివృద్ధి పేరుతో వస్తున్న వివిధ రకాల మార్పుల వల్ల ఆదివాసీ వ్యవసాయ పద్ధతుల్లో ఎన్నో మార్పులు వస్తున్నాయి. ఏజన్సీలోకి రోజురోజుకూ పెరుగుతున్న ఆదివాసేతరుల వలసలు, వాణిజ్య వ్యవసాయం, ఆదివాసీ జీవన విధానంలో మార్పులు, ఆర్థిక అవసరాలు పెరగడం మొదలైనవి ఆదివాసీ వ్యవసాయంపై ఎంతో ప్రభావం చూపుతున్నాయి. అడవి చాలా వరకూ నశించిపోవడం, వాతావరణంలో మార్పుల వల్ల వర్షాలు నేడు అదునుకు పడడం లేదు. ఏ జూలైలోనో, ఆగస్టులోనో పడితే, అప్పుడు మామూలు నాగలితో దుక్కులు చేయడం కష్టమై, 'ట్రాక్టర్' వంటి యంత్రాలను వాడాల్సి వస్తుంది. అలాగే సంప్రదాయ విత్తనాలను విడిచిపెట్టి, క్రొత్త క్రొత్త సంకర (హైబ్రిడ్) జాతి విత్తనాలు, వాటికి రసాయినిక ఎరువులు, పురుగు మందులు వాడాల్సి వస్తుంది. మితిమీరి రసాయనాలను వాడడం వల్ల నీటి, వాయు కాలుష్యం పెరగడం, పంటలకు క్రొత్త క్రొత్త తెగుళ్లు రావడం, భూసారం క్షీణించిపోవడం, వాతావరణ మార్పుల వల్ల పంట దిగుబడి బాగా తగ్గిపోతుంది. ఆదివాసీ రైతు పెరుగుతున్న ఆర్థిక అవసరాల కోసం చిరుధాన్యాలు, ఆహార పంటల సాగును తగ్గించి, ప్రత్తి, పొగాకు, మొక్కజొన్న వంటి వాణిజ్య పంటలను పండించడమనేది ఎక్కువైంది, ఇంకా చెప్పాలంటే తప్పనిసరి అయ్యింది. ఫలితంగా ఆహార భద్రత లోపించడమే కాకుండా వ్యవసాయ పెట్టుబడి బాగా పెరిగింది. ఆదివాసీ వ్యవసాయం నష్టాల ఊబిలోకి, రైతు అప్పుల్లోకి కూరుకుపోవడం, దీనివల్ల కొన్నిసార్లు రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం కూడా జరుగుతుంది.



మెట్టసాగులో కూడా పోడులో వేసే చిరు ధాన్యాలన్నీ వేస్తారు. జనవరి నుండి ఏప్రిల్ మధ్య "పోనస్" పంట కూడా వేసేవారు. వరి ధాన్యాలు – సన్నధాన్యం, లిమలసేరు, ఎర్ర ధాన్యం, ఒడిసా సారం, ఇసుక రవ్వలు, పొట్టి ధాన్యం మొదలైన సంప్రదాయ, స్థానిక విత్తనాలు అనేకం సాగు చేసేవారు. వీటన్నిటి కారణంగా ఆదివాసీలకు సంవత్సరం పొడవునా ఆహార భద్రత ఉండేది.

అడవి చాలా వరకూ నశించిపోవడం, వాతావరణంలో మార్పుల వల్ల వర్షాలు నేడు అదునుకు పడడం లేదు. ఏ జూలైలోనో, ఆగస్టులోనో పడితే, అప్పుడు మామూలు నాగలితో దుక్కులు చేయడం కష్టమై, 'ట్రాక్టర్' వంటి యంత్రాలను వాడాల్సి వస్తుంది. అలాగే సంప్రదాయ విత్తనాలను విడిచిపెట్టి, క్రొత్త క్రొత్త సంకర (హైబ్రిడ్) జాతి విత్తనాలు, వాటికి రసాయినిక ఎరువులు, పురుగు మందులు వాడాల్సి వస్తుంది.

**గోడకు పెట్టిన సున్నం, వేశ్యకు పెట్టిన సొమ్ము తిరిగి రావు**

ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఆదివాసీ రైతు ఇకనైనా మేల్కొని, రసాయనాల వాడకాన్ని విడిచిపెట్టి, తన సంప్రదాయ పంటలను, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను తిరిగి అవలంభించడం ఎంతైనా అవసరం. తరచూ భూసార పరీక్ష చేయించుకొంటూ, దాని రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలి. అయితే మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అయితేనేమీ, మరొకటైతేనేమీ, మరొకటైతేనేమీ ఇప్పుడిప్పుడే కొంతమంది రైతులు తిరిగి పూర్వపు పద్ధతులను అవలంభిస్తున్నారు.

**ప్రత్యామ్నాయ వాణిజ్య పంటల సాగు :** మారిన ఆదివాసీ జీవన పరిస్థితుల దృష్ట్యా నగదు అవసరాలు బాగా పెరిగాయి కనుక ఎంతో కొంత డబ్బు అవసరం అనుకొన్నప్పుడు మనకు తెలిసిన సంప్రదాయబద్ధమైన వాణిజ్య పంటలనే అదీ కొంత వరకూ సాగు చేయవచ్చు. చాలా కాలంగా మనకు తెలిసిన, మంచి ఆదాయాన్ని ఇవ్వగలిగిన వాణిజ్య పంటల్లో పిప్పల్లు ఒక ముఖ్యమైన పంట. 15-20 సంవత్సరాల క్రితం వరకూ దీన్ని మన ఆదివాసీ ప్రాంతాల్లో బాగానే పండించేవారు. ఈ మధ్య కాలంలోనే ఈ పంటను విడిచిపెట్టి, గిరిజనేతరులను చూసి తాత్కాలిక లాభాల కోసం వేరే వాణిజ్య పంటలకు ఎక్కువ మంది ఆదీవాసీలు ఆకర్షితులు అవుతున్నారు.

**పిప్పల్ల (సరుకు) సాగు :** ఈ పంటను ఆదివాసీలు స్థానిక అవసరాలకు కాకుండా బయటి షావుకార్లకు అమ్మడానికే సాగు చేస్తారు. ఇది ఆయుర్వేద మందులు వేటిల్లోనో కలపడానికి ఎగుమతి అవుతుంది. ఇది పసుపు, అల్లం మాదిరిగా భూమి లోపల పండే పంట, అయితే దుంప కాదు, వేర్లు, సాధారణంగా దీన్ని మే, జూన్ నెలల్లో నాటుతారు. పసుపు మొదలైన వాటితో కలిపి మిశ్రమ పంటగా కూడా దీన్ని సాగు చేస్తారు. మంచి దిగుబడి రావడానికి ఆదివాసీలు పశువుల పచ్చి పేడను దీనికి ఎరువుగా వేస్తారు. దీన్ని ఒకసారి నాటుకొంటే, కొన్ని సంవత్సరాల పాటు దిగుబడి ఇస్తుంది. పంటకు వచ్చిన తరువాత ఏ సంవత్సరానికా సంవత్సరం లేక రెండు సంవత్సరాలకు ఒకసారి త్రవ్వుకోవచ్చు. అలా త్రవ్వుకొనేటప్పుడు అక్కడక్కడా కొన్ని కొన్ని వేర్లు వదిలిపెడితే, వాటి నుండి మరలా పంట వస్తుంది.

దీనికి మార్కెట్టులో ఎప్పుడూ మంచి ధరే పలుకుతుంది. నాణ్యతను బట్టి దీనిలో మూడు రకాలు (గ్రేడులు) ఉంటాయి. మొదటి రకం వేర్లకు సగటున ఒక కేజీకి దాదాపుగా రూ. 300/- వరకూ ధర పలుకుతుంది. బాగా ధర వుంటే ఇది రూ. 600/- వరకూ పెరగవచ్చు. మార్కెట్టులో వచ్చే మార్పుల వల్ల అప్పుడప్పుడు కొంత ధర తగ్గితే తగ్గవచ్చు. ఎంత తగ్గినా కేజికి రూ. 150/- లైనా వస్తుంది. ఒక ఎకరా భూమికి 300 కేజీలకు పైన దిగుబడి వస్తుంది. అంటే ఒక ఎకరాకు సగటున రూ. 90,000/- (300×300) వరకూ ఆదాయం వస్తుంది. ఇతర వాణిజ్య పంటలతో పోల్చినప్పుడు పెట్టుబడి, అనుభవం, సేంద్రీయ విధానం మరియు వాతావరణ అనుకూలత మొదలైన వాటన్నిటి దృష్ట్యా కూడా పిప్పళ్ళు కొంత మెరుగైనదని మనం చెప్పవచ్చు. నేటి ఆదివాసీ వ్యవసాయంపై ఎక్కువ మంది ఆదివాసీ రైతులకు తగిన సమాచారాన్ని, అవగాహనను కల్పించాలన్నది, అలాగే ఆదివాసీ రైతులు దీనిలో మరిన్ని మెళుకువలు నేర్చుకొని మరింత లాభం పొందాలన్నది గ్రూపు ముఖ్య ఉద్దేశ్యం...



**- నేస్తం గ్రూపు**

(సి. వెంకటేశ్వర్లు, వి. మాధవరావు, ఎ. రాజారావు, ఎస్. భూపతిరెడ్డి, పి. బొంజుబాబు, ఎ. బంగారు రాజు, ఎం. కుమారి, దోనమ్మ)

**మారిన ఆదివాసీ జీవన పరిస్థితుల దృష్ట్యా నగదు అవసరాలు బాగా పెరిగాయి కనుక ఎంతో కొంత డబ్బు అవసరం అనుకొన్నప్పుడు మనకు తెలిసిన సంప్రదాయబద్ధమైన వాణిజ్య పంటలనే అదీ కొంత వరకూ సాగు చేయవచ్చు. చాలా కాలంగా మనకు తెలిసిన, మంచి ఆదాయాన్ని ఇవ్వగలిగిన వాణిజ్య పంటల్లో పిప్పల్లు ఒక ముఖ్యమైన పంట.**

**ఇతర వాణిజ్య పంటలతో పోల్చినప్పుడు పెట్టుబడి, అనుభవం, సేంద్రీయ విధానం మరియు వాతావరణ అనుకూలత మొదలైన వాటన్నిటి దృష్ట్యా కూడా పిప్పళ్ళు కొంత మెరుగైనదని మనం చెప్పవచ్చు. నేటి ఆదివాసీ వ్యవసాయంపై ఎక్కువ మంది ఆదివాసీ రైతులకు తగిన సమాచారాన్ని, అవగాహనను కల్పించాలన్నది, అలాగే ఆదివాసీ రైతులు దీనిలో మరిన్ని మెళుకువలు నేర్చుకొని మరింత లాభం పొందాలన్నది గ్రూపు ముఖ్య ఉద్దేశ్యం...**





## ఆదివాసీ ప్రాంతాల్లో పైనాఫిల్‌తో అధిక ఆదాయము

శ్రీకాకుళం జిల్లాలలో సీతంపేట, బూర్జ, కొత్తూరు, మందస మండలాల్లో ఆదివాసీలు ఎక్కువగా ఈ పంటనే సాగు చేస్తున్నారు. అయితే ఈ పంటలు సంవత్సరములో ఒక్కసారి మాత్రమే ఒక చెట్టుకు ఒక్కటే కాయ వస్తుంది. మన ఆదివాసీలు ఈ పంటను వారపు సంతల్లో అమ్ముతారు. నిజానికి వారికి ఈ పంట నుండి ఆదాయము చాలా తక్కువగా ఉంటుంది. గత సంవత్సరము ఈ పంట ఎక్కువగా పండింది. ఈ అనాసని దళారులు ఒక్కొక్క దానికి కేవలం 4 నుండి 8 రూపాయలు మాత్రమే రైతుకు చెల్లిస్తారు. రైతులు ఒక్కరోజులో గరిష్ఠంగా 200 వందలు కాయలు మాత్రమే సేకరించగలుగుతారు. ఇందుకోసం కుటుంబం మొత్తము రోజంతా కొండ మీద ఉండి పోవాలి. వీరికి ప్రభుత్వము నుండి ఎటువంటి సహాయము అందదం లేదు. అలాగే దీనిని జి.సి.సి. వారు కొనడము లేదు. అందువల్ల సంతకు తెచ్చి మాత్రమే సరకు అమ్ముకోవాలి. ఒకవేళ రేటు వచ్చేదాకా నిల్వ ఉంచుదామంటే భద్రపరచడానికి సౌకర్యము లేవు. అందువల్లన ఖచ్చితముగా ఏదో ధరకు దళారీకే అమ్మాలి. ఈ విధముగా వీరికి ఎక్కువగా నష్టము జరుగుతుంది.

రైతులు ఒక్కరోజులో గరిష్ఠంగా 200 వందలు కాయలు మాత్రమే సేకరించగలుగుతారు. ఇందుకోసం కుటుంబం మొత్తము రోజంతా కొండ మీద ఉండి పోవాలి. వీరికి ప్రభుత్వము నుండి ఎటువంటి సహాయము అందదం లేదు. అలాగే దీనిని జి.సి.సి. వారు కొనడము లేదు. అందువల్ల సంతకు తెచ్చి మాత్రమే సరకు అమ్ముకోవాలి. ఒకవేళ రేటు వచ్చేదాకా నిల్వ ఉంచుదామంటే భద్రపరచడానికి సౌకర్యము లేవు. అందువల్లన ఖచ్చితముగా ఏదో ధరకు దళారీకే అమ్మాలి. ఈ విధముగా వీరికి ఎక్కువగా నష్టము జరుగుతుంది.

**పైనాపిల్ :** అనాస ఆర్థికపరమైన పంటగా బాగా పేరొందినది. ఈ పంటను భారతదేశానికి, లాటిన్ అమెరికన్ దేశమైన బ్రెజిల్ నుండి దిగుమతి చేసుకున్నాము. అనాసను భారతదేశంలో 1548లో ప్రవేశపెట్టారు. మనదేశంలో 12000 హెక్టార్లలో ముఖ్యంగా అస్సాం, మేఘాలయ, పశ్చిమబెంగాల్, మణిపూర్, ఒరిస్సా, త్రిపుర, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో సాగుచేస్తున్నారు. ఇది తేమతో కూడిన సమ శీతోష్ణస్థితి గల ప్రదేశాల్లో పండే పంట. ఈ పంట అధిక ఉష్ణోగ్రతను, మంచును తట్టుకోలేదు. అనాస పంటను కొబ్బరు, రబ్బరు, ఆయిల్ ఫాం, అరటి, మునగ, జీడిమామిడి తోటల్లో అంతరపంటగా వేయవచ్చును. అనాసలో ముఖ్యంగా మూడు రకాలు 1. క్యూ రకం. ఇది కేరళలో బాగా దొరుకుతుంది. 2. క్వీన్ రకం 3. సింహాచలం రకం. క్యూ రకం జ్యూస్ గాను, క్వీన్, సింహాచలం రకాలు ముక్కలుగా కోసి తినడానికి వాడుతున్నారు. సాధారణంగా అనాస మొక్కలు నాటిన 12 నుండి 13 నెలల తర్వాత పూత మొదలవుతుందని, పూత మొదలైన 4 నుండి 5 నెలలలోపు పండ్లు పక్వానికి వస్తాయని, పరిపక్వ దశలో పండ్లు

(తరువాయి భాగం 14వ పేజిలో...)

ఏట్ల చింగరాయి – ఎగిరెగిరి పడు? (జొన్న అన్నం)




## వార్తలు - విశేషాలు

### ఆరోగ్య సమస్యలపై ఆదివాసీ మహిళలకు అవగాహన సదస్సు

లయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో యువత మరియు మహిళా సాధికారిత విభాగం (పరిచయ్) తేది 16.2.16 నుండి 17.2.16 వరకు వనంతరం కార్యాలయం నందు 50 మంది ఆదివాసీ మహిళలకు విద్య, ఆరోగ్యం మరియు ప్రభుత్వ పథకాలపై 2 రోజులు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది. ఈ రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో ఆదివాసీ ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాల అమలు తీరుతెన్నులపై సమీక్షించడం జరిగింది. ప్రతి ఆదివాసీ మహిళా మంచి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని ప్రభుత్వం ద్వారా అమలవుతున్న ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని సక్రమంగా అమలు జరిగేటట్లుగా ప్రతి ఒక్క ఆదివాసీ మహిళ బాధ్యత వహించి గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని చైతన్య పరచటం జరిగింది.

ఈ శిక్షణా కార్యక్రమానికి డాక్టర్ బి. సునీత (మెడికల్ ఆఫీసర్, అచ్చంపేట, కాకినాడ) మరియు డాక్టర్ వి.హెచ్.పి.పి. రేణుక, (మెడికల్ ఆఫీసర్, జగ్గంపేట) రిసోర్స్‌పర్సన్‌గా విచ్చేసి మహిళా ఆరోగ్యం, మహిళలల్లో తరచు వచ్చే ఆరోగ్య సమస్యలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆదివాసీ మహిళలకు అవగాహన కలిగించటం జరిగింది. ఆదివాసీ కుటుంబాలలో మహిళలు ఆరోగ్యంగా వుంటే ఆ కుటుంబాలు చాలా ఆనందంగా, సంతోషంగా వుంటాయి. ప్రతీ ఒక్క ఆదివాసీ మహిళ, మహిళల్లో వచ్చే ఆరోగ్య సమస్యలు ముఖ్యంగా, వైట్ డిశ్చార్జ్, సుఖ వ్యాధులు జననేంద్రియాల శుభ్రత, పరిసరాల పరిశుభ్రత, పౌష్ఠికాహారం, గర్భవతులు, బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన ఆరోగ్య నియమాలు మొదలైన వాటి గురించి అవగాహన కలిగించటం జరిగింది. ఈ కార్యక్రమంలో యువత మరియు మహిళా సాధికారిత ఫీల్డ్ కో-ఆర్డినేటర్లు ఆకుల పద్మావతి, ఈ. గౌరీశంకర్‌లు, వనజ, వికాసిని మహిళా సి.బి.ఓ. సభ్యులు పాల్గొన్నారు.

**ఏ. పద్మావతి,** ఫీల్డ్ కో ఆర్డినేటర్, పరిచయ్

---

### ఆర్.ఓ.ఎఫ్.ఆర్ అమలు కొరకు కార్డు క్యాంపెయిన

అటవీహక్కుల గుర్తింపు చట్టం – 2006ను పటిష్టంగా అమలు చెయ్యమని కోరుతూ, ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో తూర్పుగోదావరి జిల్లా ఆదివాసీ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి 1000 పోస్టు కార్డుల ద్వారా అర్జీ పంపించటం జరిగింది. ఈ పోస్టు కార్డు ఉద్యమం ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని ఈ చట్టం అమలు తీరుపై సమీక్ష నిర్వహించాలని, ఈ చట్టం అమలు కోసం ఒక సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారిని ఓ.ఎస్.డి.గా అనగా ప్రత్యేక అధికారిగా నియమించాలని ఆదివాసీ కుటుంబాలు తమ విజ్ఞప్తిని సి.ఎమ్. క్యాంపు కార్యాలయానికి పంపించాయి. సమాఖ్య రాష్ట్రస్థాయిలో క్యాంపెయిన్ను చేపట్టిందని, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల నుండి కూడా ఇదే విధంగా ఆదివాసీలు పోస్టుకార్డులు పంపారని జిల్లా ప్రతినిధులు తెలిపారు. "ఆదివాసీలకున్న చట్టాలను, హక్కులను ముఖ్యంగా అటవీ హక్కుల గుర్తింపు చట్టాన్ని పటిష్టంగా అమలు జరిగే విధంగా కృషి చెయ్యటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యింది. కావున శ్రీ ముఖ్యమంత్రిగారు, ప్రభుత్వం ఇకనైనా స్పందించి ఆర్.ఓ.ఎఫ్.ఆర్. అమలుపై చర్యలు తీసుకోవాలని మేమంతా కోరుచున్నామని జిల్లా కన్వీనర్లు ఈకా మహాలక్ష్మి, పూసం మల్లుదొర మరియు కొర్రా మోహనరావు గార్లు పేర్కొన్నారు.

**ఆదివాసీ సంఘాల సమాఖ్య**

## ఆదివాసీ బాలబాలికలను ప్రభుత్వము ఆదుకోవాలి



శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో ఆదివాసీ ప్రాంతాల్లో మారుమూల ప్రాంతాల్లో చదువుతున్న పిల్లలు, తల్లితండ్రులు పాఠశాలల రేషన్‌లైజేషన్ పేరుతో విలీనం మరియు మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రికి 1500 వందల పోస్టల్ కార్డులు వ్రాయడం జరిగింది. మా ఆదివాసీ ప్రాంతాలలోని బడి ఈడు బాలలందరికి ప్రాథమిక విద్య (1–5 వ తరగతి)ను సొంత గ్రామంలోనే పొందేలా చర్యలు తీసుకోవాలి. 6వ తరగతి నుండి ఆశ్రమ పాఠశాలల్లో చేర్పించాలి. ఆదివాసీ గ్రామంలోని పాఠశాలలోని పిల్లల సంఖ్య తక్కువైనచో అదే గ్రామంలోని నిరుద్యోగ యువతను వాలంటీర్‌గా నియమించి, పాఠశాలలను నడపాలి కానీ, మూసివేయడం, విలీనం చేయరాదు. ఇలా చేసినట్లయితే మా ఆదివాసీ ప్రాంతాలలో బాల, బాలికలందరికి ప్రాథమిక విద్య పొందే అవకాశం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తపరుస్తూ గౌరవ ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేసుకొన్నారు.

– **ఎమ్. తిరుపతి రావు,** మొల్ల పంచాయితీ

---

### తరం తరం...

తరం తరం గడ గడ – తరం తరం గడ గడ
మోనే మోనే గడ గడ గడ ॥2॥

ఆదివాసి గిరిజనులం – కొండపోడు కోయిలలం
పొదంపూల మొగ్గలం – పొన్నపూల గుత్తులం
ఆదివాసులం మేము మూల వాసులం ॥2॥

పారేటి వాగుల్లో మెరుపులు మేమే
లోయల్లో రేలగడ్డి రేకులు మేమే
కొండవరుసంత వలెసెపూల వాసనమేమే ॥ఆది॥

గుహలల్లో గుడిసెల్లో పులులై బ్రతికాం
చెట్లల్లో చేమల్లో చినుకై కురిసాం
అడవి పోడులోన కొర్రగిజ మొలకై మొలిసాం ॥ఆది॥ తరం॥

తేనెల్లో తీపిలాంటి మొలియ పూతలం
అందరిని నమ్మేటి ఆది బంధులం
గుండె లోతుల్లో స్వచ్ఛమైన ప్రేమమూర్తులం ॥ఆది॥ తరం॥



# ప్రపంచ పర్యావరణ దినోత్సవం




ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ మార్గదర్శి వైశాఖి మరియు గ్రీన్ ఎన్విరాన్‌మెంట్ సర్వీస్ సొసైటీ సంయుక్తంగా మే నెల 28 నుండి 31 వరకూ విశాఖపట్నం, ద్వారకానగర్‌లోని పౌర గ్రంథాలయంలో కొన్ని కార్యక్రమాలను చేపట్టాయి. యు.ఎన్.ఇ.పి. 2016వ సంవత్సరానికి, వన్య ప్రాణుల అక్రమ రవాణా వ్యాపారాలను శత శాతం అరికట్టడం ద్వారా భూతలంపై అమూల్యమైన జీవావరణాన్ని పరిరక్షించాలనే నినాదాన్ని ఇచ్చింది. ఈ సందర్భంగా వీరు మే 28వ తేదిన 9.30 గంటలకు వన్య ప్రాణులు, వాటి ఉత్పతుల అక్రమ రవాణా వల్ల పర్యావరణానికి జరుగుతున్న తీవ్రమైన హానిపై ఫోటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసారు. 29వ తేదీ సాయంత్రం 5.30 ని॥లకు విశాఖపట్నం బీచ్ రోడ్డులో అల్లూరి సీతారామరాజు విగ్రహం నుండి ఆర్.కె. బీచ్ వరకూ గ్రీన్ వాక్ చేపట్టారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యత బహిరంగ మలవిసర్జన నిర్మూలన, ఇంటింటా మరుగుదొడ్ల నిర్మాణ ఆవశ్యకతపై ఒక లఘు వీధి నాటికను ప్రదర్శించారు. 30వ తేదిన ఉదయం 9.30 గంటలకు పాటలు, నృత్య రూపకాలతో పర్యావరణంపై సాంస్కృతిక కార్యక్రమాలు, 31వ తేదిన 10 గంటలకు వన్యప్రాణుల అక్రమ రవాణాను అరికట్టాలంటూ, పర్యావరణ పరిరక్షణ సదస్సును నిర్వహించాయి. ఈ సందర్భంగా వీరు నగర ప్రజలకు ఒక సందేశం ఇచ్చారు.

**సమస్త జీవరాశి మనుగడకై పోరాడండి :** నానాటికీ పెరుగుతున్న అక్రమ వన్యప్రాణి వ్యాపారం, భూమిపై నున్న అతివిలువైన జీవన వైవిధ్యాన్ని అంతరింపజేస్తుంది. వేటాడడం, అక్రమ రవాణా రెండూ ఆర్థిక, వాతావరణ వ్యవస్థలను అణగద్రొక్కుతూ, వ్యవస్థీకృత నేరానికి ఆజ్యం పోస్తూ, లంచగొండి వ్యవస్థని పోషిస్తూ ధరిత్రిని అభద్రతకు గురి చేస్తున్నాయి. వన్య ప్రాణి సంబంధిత నేరాలు, జాతి చిహ్నాలయిన ఏనుగులు, ఖడ్గమృగాలు, పులులు, గొరిల్లాలు, సముద్ర తాబేళ్ళను అంతరించే ప్రమాదానికి గురి చేస్తున్నాయి. 20 సంవత్సరాలలో వియత్నాంకు చెందిన జావా ఘడ్గ మృగాలలో ఒక ఉపజాతి అంతరించిపోయింది. అలాగే కామెరూన్‌లో ఆఖరు నల్ల ఖడ్గమృగం అంతర్ధానమై పోయింది. గాంబియాలోని తోకలేని కోతులు(గ్రేట్ ఏప్స్) అదృశ్యమైపోయాయి. దీనిలో చుప్పనాతి పిట్ట, అలుగు, అలాగే వృక్ష జాతికి చెందిన వన్య బదనికలు, ఎర్ర చందనం చేరి ఉన్నాయి. అలాగే యితర దేశాలలో శీఘ్రంగా ఇదే పంథా కొనసాగబోతోంది. అడవిలో ఉండే పూల మొక్కలు, కలపవృక్షాలు కూడా వన్యజీవాలే! ప్రతిఒక్కరు అంకిత భావంలో కృషి ద్వారానే మార్పుల వెల్లువ సాధ్యం.

అక్రమ వ్యాపారం మన వాతావరణానికి, జీవికకి, సంఘానికి, భద్రతకి ఎలా హాని కలిగిస్తుందో ఎక్కువ మందికి అవగాహన కల్పించడం ద్వారా దీనిని మనం సాధించవచ్చు. అక్రమ వన్యప్రాణి ఉత్పాదనల గిరాకి పడిపోయేలా మన అలవాట్లు, వ్యవహారశైలి మార్చుకోవాలి. ఎక్కువ అవగాహన, కార్యాచరణ, ప్రభుత్వాలను, అంతర్జాతీయ సంస్థలను బలమైన చట్టాలను తేవడానికి పురికొల్పి, ఆ చట్టాలను ఉల్లంఘించే వారిపై పోరాటానికి తోడ్పడుతుంది. అందుకే మనం స్పందించాలి. సమస్త వన్యప్రాణులనూ కాపాడాలి.

ఈ సంవత్సరపు ప్రపంచ పర్యావరణ దినానికి ప్రస్తావం "జీవరాశి మనుగడకై పోరాడండి" ఇది మనల్ని ప్రమాదంలో ఉన్న అన్ని జీవజాతులతో అనుబంధం పెంపొందించుకోవడానికి ప్రోత్సహించి, వాటిని భావితరాలకోసం కాపాడే చర్యలు ఎవరి అంతట వారే చర్య తీసుకొనేలా చేస్తుంది. ఇది మనకు స్థానికంగా గాని, జాతీయంగాగాని, అంతర్జాతీయంగా గాని ప్రమాదానికి గురి అవుతున్న వన్యప్రాణులు, మొక్కలకు సంబంధించినది. మీరు ఎవరయినా, ఎక్కడ నివశిస్తున్నా, వన్యప్రాణి అక్రమ వ్యాపారం పట్ల వాచాకర్మణా కఠినవైఖరి అవలంబించి, మార్పు తీసుకురావాలి. వేట, క్రయవిక్రయాలను సమూలంగా ఆపివేయాలి. అపివేయించాలి. లేకుంటే భవిష్యత్తరాలు జీవించడానికి అనేకరకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటారు. భూమిమీద జీవావరణం ఒక చక్రంలా వుంటుందని శాస్త్రవేత్తలు అనాదికాలంగా చెపుతున్నారు. ఈ చక్రంలో ఎక్కడ బ్రేక్ వచ్చినా చక్రం సమూలంగా దెబ్బతింటుందని, దాని వల్ల మానవాళికే పెనుముప్పు ఏర్పడుతుందన్న అంశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని, "సమస్త జీవరాశి పట్ల పూజ్యభావం కలిగి ఉండాలి" అవి హాయిగా జీవించగలిగే విధంగా ప్రకృతి వనరులను కాపాడుకోవాలి. ప్రతి ఒక్కరూ సమస్త జీవరాశి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి.

**పర్యావరణ పరిరక్షణకు కొన్ని సూచనలు**

1. మోటారు వాహనాల వినియోగం తగ్గించాలి. 2. వర్షాకాలంలో నీటిని భూమిలోనికి పంపి నీటి మట్టాన్ని పెంచాలి. 3. థర్మల్ పవర్ వినియోగాన్ని తగ్గించాలి. 4. సోలార్ పవర్‌ని తప్పనిసరి చేయాలి. 5. వంట గదిలో తయారైన ఆర్గానిక్ వేస్ట్‌ని కంపోస్టుగా మార్చి పైన చెప్పిన మొక్కలకు ఎరువులుగా వాడవచ్చు. 6. ఇంటి గోడలనూ, ఇంటి పై కప్పులనూ, తెల్లసున్నంతో కవరు చేయాలి. రోడ్లకూ, కార్లకూ తెల్లరంగు వాడాలి. 7. తెల్లరంగు గొడుగులు వాడుకోవాలి. 8. సహజమైన వెలుతురుకూ, గాలికీ ప్రాముఖ్యతను ఇవ్వాలి. 9. ఘన, వ్యర్థ పదార్థాలను కాల్చకుండా కంపోస్టుగా మార్చాలి. 10. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి. పూర్తిగా మానేయాలి. 11. సి.ఎఫ్.ఎల్, ఎల్.ఇ.డి. బల్బులను వినియోగంలోనికి తేవాలి. 12. సరస్సులు, చెరువులు, రిజర్వాయర్లను సంరక్షించుకోవాలి. పచ్చదనాన్ని పెంచుకోవాలి.

**- గ్రీన్ ఎన్విరాన్మెంట్ సర్వీస్ సొసైటీ**